# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

రైతుల సంక్షేమం కొరకు ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించండి


విజయవాడ | సంపుటి:13 | సంచిక:205 | శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# అమరావతి పనులకు మంత్రివర్గం ఆమోదం

**-సీఆర్డీఏ 42, 43 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం**

**- అమరావతిలో రూ.24,276 కోట్ల విలువైన పనులకు పాలనపరమైన అనుమతులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 21 అంశాలతో కూడిన అజెండాపై కేబినెట్‌లో చర్చించారు. ఇందులో భాగంగా మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా సీఆర్డీఏ 42, 43 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో 24 వేల 276 కోట్ల రూపాయల విలువైన పనులకు పాలనపరమైన అనుమతులిచ్చింది. మంగళగిరి ఎయిమ్స్‌కు అదనంగా 10 ఎకరాల భూమి కేటాయించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇంటర్ విద్యార్థుల కు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇచ్చే అంశం సహా, మధ్యాహ్న భోజనానికి సంబంధించి నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా వెయ్యి కోట్ల రుణం మంజూరుకు ఆమోదం దక్కింది. వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని నిర్మాణానికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రుణం, కేఎఫ్‌డబ్ల్యూ ఆర్థిక సంస్థ ద్వారా 5 వేల కోట్ల రుణం పొందడానికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశ పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

మిగతా 2లో



లోపలి పేజీలో

# గిరిజనులకు హెల్త్ ఏటీఎం ఏర్పాటు చేయాలి

రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి గిరిజనుల సమస్యలు తీసుకువెళ్లిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

# అంబేద్కర్ ను అవమానించడం బీజేపీ అహంకారానికి నిదర్శనం

**అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల**



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు దైవంగా పూజించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను బీజేపీ అవమానించిందంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఆ పార్టీ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. అంబేద్కర్ పై వ్యాఖ్యలతో దళితులు, గిరిజనుల మనోభావాలను అమిత్ షా దెబ్బతీశారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ తో కలిసి బీజేపీ కుట్రలు పన్నుతోందని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.మనుస్మృతిని విశ్వసిస్తుంది కాబట్టే బీజేపీ అనుక్షణం రాజ్యాంగంపై దాడికి పాల్పడుతోందని అన్నారు. బహిరంగ సభా వేదికలతో పాటు సాక్షాత్తూ పార్లమెంట్ లోనే అంబేద్కర్ ను అవమానిస్తున్నారని, హేళన చేస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో



# సీతారామాంజనేయులును ఎందుకు అరెస్టు చేయలేదు: హైకోర్టు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ముంబయి నటి కేసు విచారణలో భాగంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. కేసులో రెండో నిందితుడు (A2) సీతారామాంజనేయులును ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని జడ్జి ప్రశ్నించారు. సీతారామాంజనేయులు ఇప్పటికీ ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు కదా అని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో



# పార్లమెంటు ఆవరణలో ఉద్రిక్తత

న్యూఢిల్లీ : పార్లమెంటులో ఆవరణలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలపై అధికార, ప్రతిపక్ష సభ్యులు పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. అంబేద్కర్‌ను అవమానించారంటూ పరస్పరం విమర్శలకు దిగాయి. ఇరు పక్షాల నిరసనలతో పార్లమెంటు ప్రాంగణం హోరెత్తుతోంది. పార్లమెంటు లోపలికి వెళ్తున్న ఎంపిలను ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. ఒడిశా ఎంపి ప్రతాప చంద్ర సారంగికి గాయాలయ్యాయి. స్వల్ప గాయాలైన ఆ ఎంపిని సహచర సభ్యులు ఆస్పత్రికి తరలించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నెట్టేశారంటూ అధికార పక్షం ఆరోపించింది. దీంతో పార్లమెంట్ ఆవరణలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నం 2.00 గంటలకు వాయిదా పడ్డాయి.అధికార పక్షాల ఆరోపణలపై రాహుల్ గాంధీ స్పందించారు. తాను లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా బిజెపి ఎంపిలు తనను అడ్డుకున్నారని, బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. తనను దూరంగా నెట్టేశారని, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేను కూడా నెట్టేశారని అన్నారు.

మిగతా 2లో

# కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గుర్తింపు లభించలేదు: చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఢిల్లీలో చోటు చేసుకున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు పలు సూచనలు చేశారు. సున్నితమైన అంశాలపై జాగ్రత్తగా మాట్లాడా ల ని స్పష్టం చేశారు. మనం మంచి ఉద్దేశంతో మాట్లాడినా, చెడుగా ప్రచారం చేసేవారు ఉంటారని తెలిపారు. వ్యవసాయం దండగ అని అనకపోయినా, నేను ఆ మాట అన్నట్టుగా ప్రచారం చేశారని చంద్రబా బు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గౌరవం లభించలేదని, అప్పట్లో అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేశారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్ కు ఎవరిద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై జరగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి అమిత్ షా... అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం తెలిసిందే.

మిగతా 2లో

# కేటీఆర్ పై ఏసీబీ కేసు... ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో కేటీఆర్ పై కేసు నమోదయింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో కేసు నమోదయింది.

మిగతా 2లో





# యువత చేతిలోనే దేశ భవిష్యత్

2

-కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది

-విజన్ తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు

-ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం

-నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబు గారే నాకు స్ఫూర్తి

-కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో నారా భువనేశ్వరి ముఖాముఖి

# బాబుది విజన్ కాదు..దగా

-ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

-రాష్ట్రంలో ఇసుక , లిక్కర్ మాఫియా

-కుంభకోణాకు కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్

-చంద్రబాబు చంద్రముఖిలా మారాడు

-ఇలాంటి సమయంలోనే మనం గొంతు విప్పాలి

-మేనిఫెస్టోలో ప్రతీ హామీని మనం తూచా తప్పకుండా అమలు చేశాం

-ఎవ్వరూ కూడా భయపడాల్సిన అవసరం లేదు

-మీ అందరికీ జగనన్న..వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుంది

-ఉమ్మడి అనంతపురం జిల్లా నేతల సమావేశంలో వైయస్ జగన్ దిశానిర్దేశం



ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి: ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. రాష్ట్రంలో కుంభకోణాల మీద కుంభకోణాలు జరుగుతున్నాయి. చంద్రబాబు పూర్తిగా చంద్రముఖిగా మారిపోయారు.. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా.. ఇలా మాఫియాలు చేస్తున్నారన్నారని వైఎస్ జగన్ అన్నారు. ఇలాంటి సమయంలోనే మనం గొంతు విప్పాలని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశమని వైయస్ జగన్ ఉద్ఘాటించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలతో వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ భేటీ అయ్యారు. ‘ఆరు నెలలు తిరక్కముందే చంద్రబాబు ప్రభుత్వంమీద తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదు. ప్రతి కుటుంబానికి మనం మంచి చేశాం. కానీ, చంద్రబాబు అంతకంటే ఎక్కడు చేస్తానంటూ, ప్రతీ ఇంట్లో ప్రతీ ఒక్కరికీ ఒక హామీ ఇచ్చాడు. మనం కూడా అలాంటి హామీలు ఇద్దామని చాలామంది నాతో అన్నారు. గడచిన ఐదేళ్లలో చరిత్రలో ఎప్పుడూ చూడని మార్పులు మనం తీసుకువచ్చాం. ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేశాం.

మిగతా 2లో

ప్రజాభూమి

## సీతారామాంజనేయులును ఎందుకు అరెస్టు చేయలేదు: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఐపీఎస్‌లు కాంతిరాణా, విశాల్‌గున్నీ పిటిషన్లపై హైకోర్టులో విచారణ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు.ముంబై సినీ నటి అక్రమ అరెస్టు, వేధింపుల కేసులో ఐపీఎస్ అధికారులు కాంతిరాణా, విశాల్ గున్నీ ముందస్తు బెయిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణకు రాగా ఇప్పటి వరకు కేసులో A2 ఐపీఎస్ సీతారామాంజనేయులను ఎందుకు అరెస్ట్ చేయలేదని న్యాయమూర్తి అడిగారు. ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు కదా అని పీపీని ప్రశ్నించారు.ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పి. సీతారామాంజనేయులు (PSR), ఏ3గా కాంతిరాణా, ఏ4గా హనుమంతురావు (ఏసీపీ), ఏ5గా సత్యనారాయణ (సీఐ), ఏ6గా విశాల్‌గున్నీ ఉన్నారు. ఈ ఐదుగురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సస్పెండ్ చేసింది.

## అమరావతి పనులకు మంత్రివర్గం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

10 జిల్లాల్లోని వరద ప్రభావిత బాధితులకు రుణాల రీ షెడ్యూల్ కోసం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులకు మళ్లీ టెండర్లు పిలిచేందుకు ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు కేబినెట్ అనుమతిచ్చింది. అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి ₹11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి ₹16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం తెలిపింది. ఏపీ రీసర్వే ప్రాజెక్టుకు సంబం ధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యూమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్లు కొనసాగించేందుకు మంత్రి మండలి ఆమో దిం చింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరె న్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండ లం లో బి టాంగ్ర పాడు గ్రామంలో కేటాయి స్తూ చేసిన ప్రతి పా ద నకు కేబినెట్‌లో ఆమో దిం చారు. వర ద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం తెలిపా రు. ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అద నం గా మరో ₹1000 కోట్లు రుణం జాతీయ సహ కార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసు కొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.పోల వరం ప్రాజె క్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి కేబినెట్ అనుమతి ఇచ్చింది. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్ఆర్ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాద నకు కేబినెట్లో ఆమోదం తెలిపారు. ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం 32,45,88,679 రూపాయల కోసం కేబి నె ట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు చేశా రు. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు పరిపాలన అనుమతి మంజూరు చేశారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:



పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవుతుందని , ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువ నేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు. విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి :విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు గారు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక చాలెంజ్ గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి:ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదు..కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలము. విజయానికి షార్ట్ కట్ లేదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెలితే అద్భు తాలు సృష్టించవచ్చు. నేను నా కుమారుడు లోకేష్ కి కూడా అదే చెప్పేదాన్ని .

**అన్ని రంగాల్లోనూ మహిళలదే హవా:** ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లు. తర్వాత పరిస్థితులు మారాయి. అన్ని రంగాల్లోనూ మహిళలు ముందు న్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. ఐటీ రంగంలో కూడా మహిళలు అ ద్భుత ంగా రాణిస్తున్నారు. మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారు.

**కుప్పం అభివృద్ధి మా బాధ్యత:** చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారు. పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యం. చంద్రబాబు గారిని సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము తీర్చుకోలేము. రాబోయే ఐదేళ్లలో కుప్పం ను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను. ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ శ్రీకాంత్ సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై ఏసీబీ కేసు... ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో, కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు రోజుల క్రితం అనుమతిని ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ మూడు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ అనుమతిని కూ డా లేఖకు జత చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) ఏ, 13 (2) పీసీ యాక్ట్, 409, 102 బీ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా నిధులు చెల్లించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. కేటీఆర్ పై కేసు నమోదు కావడంతో, ఆయనను అరెస్ట్ చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రెండు, మూడు రోజులలో కేటీఆర్ కు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గుర్తింపు లభించలేదు: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

పార్లమెంటు ప్రాంగణంలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మధ్య తోపులాట జరిగి పలువురు ఎంపీలు గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. అమిత్ షాపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక. కూటమి ప్రభుత్వంలో ఉదాసీన వైఖరికి తావులేని సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు, ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఐవీఆర్ఎస్ విధానంలో అభిప్రాయ సేకరణ జరుపుతున్నానని తెలిపారు. మంత్రులు పనితీరు, ప్రభుత్వ పనితీరు పరంగా ప్రజల నుంచి సమాచారం తెప్పిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు.

ఆరు నెలల పనితీరుపై ముగ్గురు మంత్రులు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ ఇచ్చారని వివరించారు. నిమ్మల రామానాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ ఇచ్చారని తెలిపారు. మంత్రులు తమ పేషీలకు మాత్రమే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. అంతేగాకుండా, మంత్రులు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కక్ష సాధింపు ధోరణి అనుసరించవద్దని, విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ను అవమానించడం బీజేపీ అహంకారానికి నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా, ఏఐసీసీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ లో పలు నిరసన కార్య క్రమాలు చేపట్టాలని వైఎస్ షర్మిల తెలిపారు.

## జనసేన పార్టీ జనరల్ కౌన్సిల్ గా ఎన్.అశ్వినీ కుమార్ ను నియమించిన పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జనసేన న్యాయ విభాగానికి సంబంధించి తాజాగా కీలక నియామకం జరిగింది. జనసేన పార్టీ జనరల్ కౌన్సిల్ గా న్యాయవాది ఎన్. అశ్వనీ కుమార్ ను నియమిస్తూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు జనసేన నుంచి ఓ ప్రకటన వెలువడింది. పార్టీకి అవసరమైన లీగల్ వ్యవహారాలను అశ్వనీ కుమార్ పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వనీ కుమార్ కు ఏపీ, తెలంగాణ హైకోర్టుల్లో అనేక కేసులు వాదించిన అనుభవం ఉందని జనసేన వెల్లడించింది. జనసేన పార్టీకి గత కొన్ని సంవత్సరాలుగా న్యాయ పరమైన సేవలు అందిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొంది.

## నిరుపేద లబ్ధిదారులందరికీ ఇళ్లు మంజూరు



ప్రజాభూమి పలాస: అర్హులైన నిరుపేదలకు పార్టీలకు అతీతంగా పారదర్శంగా ఇళ్ల మంజూరు ఈశ్వరరావు మరియు రమణఎంఎల్ఏ గౌతు శిరీష గారి ఆదేశాలతో గోవిందపురం పంచాయితీలో లబ్ధిదారులు ఎంపికఅర్హులైన నిరుపేదలకు పార్టీలకు అతీతంగా పారదర్శంగా ఇళ్ల మంజూరు చెయ్యడం జరుగుతుంది అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు. ఎంఎల్ఏ గౌతు శిరీషమ్మ ఆదేశారం పూండి గోవిందపురం పంచాయతీలో బుధవారం ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఇళ్ల స్థలాలను సర్వే అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. పేద ప్రజలకు గూడు కల్పించాలన్న ఆలోచనలతో కూటమి ప్రభుత్వంవడివడిగా చర్యలు తీసుకుంటోంది అని కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ఇల్లు లేని వారికి ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన 2.0కింద గ్రామాల్లో కొత్త ఇండ్లు మంజూరు దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ గొర్లె గణేష్, టీడీపీ సీనియర్ నాయకులు లావేటి శంకరరావు, పాలిన చంద్రయ్య, పుచ్చ అప్పలస్వామి మరియు సర్వే అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పలాసలో ఎంపీ నిధులతో సామాజిక భవనం శంకుస్థాపన



ప్రజాభూమి పలాస:

పలాస మండలం నీలావతి గ్రామం నీలావతి పంచాయతీ లో ఎంపీ నిధులతో మంజూరు చేయబడిన సామాజిక భవనం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలాస మండల టిడిపి అధ్యక్షులు కొత్త లక్ష్మణ ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతు పాటు స్థానిక నాయకులు భాస్కరరావు ఢిల్లీ రావు వెంకట్రావు కామేష్ వీరస్వామి మిథున్ సర్పంచ్ టిడిపి నాయకులు కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

# బాబుది విజన్ కాదు..దగా

మొదటిపేజీ తరువాయి

మేనిఫెస్టోకు పవిత్రత తీసుకువచ్చాం, ప్రతీ హామీని తూచా తప్పకుండా అమలు చేశాం.కోవిడ్ లాంటి సమస్యలు వచ్చినా, ప్రభుత్వ ఆదాయాలు తగ్గినా, ఖర్చు పెరిగినా, సాకులు చూపకుండా, కారణాలు చెప్పకుండా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేశాం. బడ్జెట్లోనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటించాం. క్యాలెండర్ ప్రకారం ప్రతీ పథకాన్ని అమలు చేశాం. దేశ చరిత్రలో అమలు చేసిన పార్టీ ఒక్క వైయస్ఆర్‌సీపీ మాత్రమే. చంద్రబాబు మాటలను పదిశాతం ప్రజలు నమ్మారు, నమ్మించగలిగారు. అందుకనే పరాజయం పాలయ్యాం. జగన్ చేశాడు కదా.. చంద్రబాబు కూడా చేస్తాడేమోనని కొంతమంది అనుకున్నారు. ఆరు నెలలు కూడా గడవకముందే చంద్రబాబు మోసాలు, అబద్ధాలు మన అందరికీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని లేపడమే, పులినోట్లో తలపెట్టడమే అని ఆరోజు చెప్పాను. దాన్ని ఇవాళ చంద్రబాబు నిజం చేస్తున్నారు. వైయస్ జగన్ పలావు పెట్టాడు, చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. ఇప్పుడు పలావు పోయిందీ, బిర్యానీ పోయిందీ. ఉన్న పథకాలు పోయాయి.. ఇస్తానన్న పథకాలు రావడంలేదు. ఇప్పుడు ప్రజలపై బాదుడే బాదుడు మొదలైంది. ఆరు నెలల్లోనే ప్రజలపై కరెంటు ఛార్జీల రూపంలో భారం వేశాడు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. స్కామ్‌ల మీద స్కాంలు నడుస్తున్నాయి. శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా.. ఇలా మాఫియాలు నడుస్తున్నాయి. మైనింగ్ జరగాలన్నా, ఏ కాంట్రాక్టు చేయాలన్నా ప్రతీ ఎమ్మెల్యే నుంచి మొదలుకుని ముఖ్యమంత్రి వరకూ నాకింత.. నీకింత అనే కార్యక్రమం నడుస్తోంది. మనం అంతా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఆ దిశగా పార్టీ అడుగులు వేయాలి. ప్రభుత్వం మీద వ్యతిరేకత పార్టీకి సానుకూలంగా మారాలంటే ప్రజా సమస్యలపై కలిసి పోరాటం చేయాలి. దీనిపై పార్టీ నాయకత్వాన్ని అంతా చైతన్యం చేస్తున్నాం. ఆరు నెలలకే మనం పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు పాలన అలా నడుస్తోంది.రైతులకు మనం ఏడాదికి ఇచ్చే రూ.13,500 ఎగిరిపోయింది.. చంద్రబాబు ఇస్తానన్న రూ.20వేలు ఇవ్వని పరిస్థితి ఉంది. ఉచిత పంటల బీమాను ఎత్తివేశారు. ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. పంటలకు ఎక్కడా గిట్టుబాటు ధరలు దొరకడం లేదు. ధాన్యం కొనుగోలు సమయంలోనే రైతులకు ఎఫ్‌టీవో ఇచ్చే వాళ్లం. రూ.300-400 తక్కువ రేటుకు రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోంది. దీనిపై ఇది వరకే మనం కార్యక్రమం చేశాం. ఈనెల 27న కరెంటు ఛార్జీల మీద నిరసన వ్యక్తం చేస్తూ మరో కార్యక్రమం చేస్తున్నాం. పెరిగిన బిల్లులు చూపిస్తూ వాటిని కాల్చివేస్తున్న పరిస్థితులు చేస్తున్నాం. కరెంటు ఛార్జీల పెంపు మీద నిరసన కార్యక్రమాన్ని నియోజకవర్గాల స్థాయిలో చేపడుతున్నాం. మళ్లీ జనవరి 2న ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెనమీద నిరసనలకు ప్లాన్ చేశాం.

మన ప్రభుత్వ హయాంలో ప్రతీ త్రైమాసికానికి తల్లుల ఖాతాల్లోకి డబ్బులు పంపాం. జనవరి ఒకటో తేదీ నాటికి నాలుగు త్రైమాసికాలుగా ఫీజులు చెల్లించడం లేదు. అలాగే వసతి దీవెన బిల్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తంగా రూ.3,900 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో చదువులకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయి. డబ్బులు కట్టలేక పిల్లలు చదువులు మానేస్తున్నారు. వీరికి అండగా జనవరి 3న జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమం చేస్తుంది.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు కూడా పెడతారు, జైల్లో కూడా పెడతారు. ప్రతీ కష్టానికి ఫలితం ఉంటుంది. చీకటి తర్వాత వెలుగు కూడా వస్తుంది. ఎవరికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా.. నావైపు చూడండి. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. నా భార్య బెయిల్ పిటిషన్ కనీసంగా 20 సార్లు పెట్టి ఉంటుంది. కింద కాంగ్రెస్, పైన కాంగ్రెస్.

> -ఆరోగ్య రంగంలో కూడా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చాం.
> -ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్ వ్యవస్థను తీసుకువచ్చాం. -ప్రివెంటివ్ కేర్ విషయంలో అనేక చర్యలు తీసుకున్నాం. -ఆర్బీకే వ్యవస్థ ఒక విజన్.
> - ప్రతీ ఎకరాకు ఈ-క్రాప్ చేయడం విజన్.
> - ప్రతీ ఎకరాకు ఉచిత పంటల బీమా తీసుకురావడం ఒక విజన్.
> -రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా చేయడం ఒక విజన్.
> -ఈ మార్పులన్నీ వచ్చింది వైయస్ఆర్‌సీపీ హయాంలోనే..
>
> -వైఎస్ జగన్

ఎన్ని కష్టాలు పెట్టినా.. నేను ముఖ్యమంత్రిని కాలేదా?. ఇది ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. ఎల్లకాలం కష్టాలు ఉండవు. ఎవ్వరూ కూడా భయపడాల్సిన అవసరం లేదు. ఎలాంటి పరిస్థితులనైనా ఢీకొనేలా ఉందాం. మీ అందరికీ జగనన్న, పార్టీ తోడుగా ఉంటుంది. సాగునీటి సంఘాల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. సచివాలయ స్థాయిలో ఇవ్వా ల్సిన నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా చేశారు. వీఆర్వో లను మండల కేంద్రాలకు రప్పించి, పోలీసు లను కాపలాగా పెట్టించి ఎన్నికలు జరిపారు. అలాం టప్పుడు ఎన్నికలు జరపడం



ఎందుకు. రాజీనా మాలు చేసి బయటకు వస్తే,

రైతులు సంతోషంగా ఉన్నారా? లేదా? తెలుస్తుంది. విజన్ 2047 పేరిట మరో డ్రామా జరుగుతోంది. ఎన్నికలకు ముందు చంద్రబాబు, ఎల్లో మీడియా వారి మేనిఫెస్టోపై ఊదరగొట్టారు. ఈ మేనిఫెస్టోకు దిక్కులేదు, ఇప్పుడు 2047కు అర్థం ఏముంటుంది?. ఇప్పుడు చంద్రబాబు వయస్సు దాదాపు 80 ఏళ్లు. ఒక మనిషిని అభివృద్ధి బాటలో పట్టించడమే విజన్ అని నేను నమ్ముతాను. ఇప్పటి పిల్లాడు 20 ఏళ్ల తర్వాత ఎలా ఉండాలన్నదానిపై మనం ఆలోచనలు చేస్తే అది విజన్ అవుతుంది. అలాంటి ఆలోచనలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసింది. ప్రైవేటు స్కూల్స్.. గవర్నమెంటు స్కూల్స్‌తో పోటీపడే పరిస్థితిని తీసుకువచ్చాం. ఉన్నత విద్యలో విద్యార్థులు అత్యాధునిక కోర్సులు చదువుకునేలా ఎడెక్స్‌తో ఒప్పందం చేసుకున్నాం. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను నేర్చుకునే అవకాశం కల్పించాం.మన ప్రభుత్వం రాక ముందు ఒక రూపాయి ప్రజలకు ఇస్తే.. అది నేరుగా ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి ఉండేదా?. హయంలో ఎక్కడా దళారీ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేర్చగలిగాం. గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే సేవలు అందించి గొప్ప విజన్‌ను తీసకురాగలిగాం. కానీ, రంగ రంగుల కథలు చెప్తున్నారు. దానికి విజన్ అని పేరుపెడుతున్నారు. దాన్ని విజన్ చేయడం అనరు.. దగా చేయడం అంటారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక పెన్షన్లు కట్ చేశారు. కొత్త పెన్షన్లు ఒకరికి ఇవ్వకపోగా.. ఉన్న పెన్షన్లు కట్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం పోరుబాటకు సిద్ధం కావాలి అని సూచనలు చేశారు.

3 | శుక్రవారం, డిసెంబర్ 20, 2024 | Friday, December 20, 2024 | ప్రజాభూమి | కాకినాడ

## రైతులకు ప్రధానమంత్రి పసల భీమా( పంటల భీమాపై) రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ శాఖ అధికారిని బి.జ్యోతి

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం రమనయ్యపేట, సి రాయవరం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పీఎం ఎఫ్ బి వై పథకం గూర్చి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అనే పథకం ద్వారా ఈ క్రింది పంటలకు పంట భీమా వర్తింపచేయడం జరిగింది.పంట రుణం తీసుకోని రైతులు(నాన్ లోనీ ఫార్మర్స్ ) చెల్లించవలసిన ప్రీమియం వివరాలు పంటల వారీగా వరి ఒక ఎకరానికి రూ.630 రూపాయలుకట్టాలని ఆ విదంగా



ఈ నెల చివరి తేదీ 31న మినుము మరియు పెసలు ఒక ఎకరానికి రూ.300 రూపాయలు చివరి డిసెంబర్ 31 తేది పైన తెలిపిన పథకాల రిజిస్ట్రేషన్ కొరకు ప్రీమియం చెల్లించుటకు దగ్గరలోఉన్న సి ఎస్ సి (మీ సేవ ఆధార్ సెంటర్) ని సంప్రదించగలరు.ఈ అవకాశాన్ని రైతులు అందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలపారు .ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచ్లు గుమ్ములూరి జగదీశ్వరి వెంకటరమణ, సునీత రఘురామకృష్ణరాజు, గ్రామ నాయకులు పలివెల శ్రీనివాస్, చల్ల రాజారావు,ముదర కామరాజు, ఇన్సూరెన్స్ ఏజెంట్ బి.రమేష్ పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, సతీష్, వ్యవసాయ సిబ్బంది దివ్యచక్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## బంగారు వ్యాపారస్తులకు 60 లక్షలు కుచ్చు టోపీ పెట్టిన గోల్డ్ షాప్ యజమాని మహబూబ్ బాషా

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలో పట్టణం లోని వసీం జ్యువెలర్స్ యజమాని మెహబూబ్ భాష తన భార్య హర్షత్ ఉన్నీషా 60 లక్షలు విలువచేసే వెండి బంగారు ప్రొద్దుటూరు, చాగలమర్రి, బద్వేల్ , మైదుకూరు, మరియు తదితర 12 మంది వద్ద బంగారు వెండి కొనుగోలు చేసి వ్యాపారిస్తులకు కుచ్చుటోపి పెట్టి పరారయ్యాడు.విషయం తెలుసుకున్నప్రొద్దుటూరుకు చెందిన గోల్డ్ షాప్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ప్రొద్దుటూరు కు చెందిన కొంతమంది వ్యాపారస్తులు దగ్గర గోల్డ్, వెండి తీసుకొని వచ్చి అమ్ముకొని ప్రతి నెల తిరిగి కొంత కొంత డబ్బు చెల్లించేవాడని నెల క్రితం ప్లాన్ ప్రకారం షాపు యజమాని సుమారు 60 లక్షలు విలువచేసే బంగారుతో వెండితో పరారు కావడంతో ప్రొద్దుటూరుకి చెందిన గోల్డ్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఉప్పలపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు అబ్బులు మృతి తీరనిలోటు -తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం ఉప్పలపాడుకు చెందిన మండల జనసేనపార్టీ నాయకులు మేడిబోయిన శ్రీను తండ్రి మాజీ సొసైటీ అధ్యక్షులు,సమైక్యాంధ్ర పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపోయిన అబ్బులు మృతి తీరనిలోటని జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.శ్రీను, రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పరామర్శించిన వారిలో సత్యదేవ నర్సరీ అధినేతలు పుల్లా పెద్ద సత్యనారాయణ ,చిన్న సత్యనారాయణ,ఎజిపి రమాకాంత్ రెడ్డి, రామకుర్తి మూర్తి,పేపకాయల రాంబాబు,సింగులూరి రామ్ దీపు, ఉలిసి ఐరాజు,ముగిలి గంగాధర్, తదితరులు ఉన్నారు

## రెవిన్యూ సదస్సులను ప్రజలంతా వినియోగించుకోవాలి తహసిల్దార్ శ్రీనివాస్

ప్రజాభూమి గండేపల్లి.



ప్రజలకు రైతులకు సంబంధించిన భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని గండేపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు పెద్దాపురం ఆర్డిఓ రమణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కారం అయ్యే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధ రికార్డులను పరిశీలించడం కోసం ప్రజలు గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్జీల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో 10 అర్జీలు రావడం జరిగింది.అందులో 8 సర్వే కొరకు, 2 రెవెన్యూ సంబంధిత అంశములపై వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి బాబ్జి, పల్లపు విష్ణు, చిన్నారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్, గ్రామ వీఆర్వో, సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జెఎన్ టియుకె యోగ మెన్ టీం లో ఆదిత్య విద్యార్థి గణేష్

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం లోని సూరంపాలెం లో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఏఐఎంఎల్ విభాగానికి చెందిన విద్యార్థి జెఎన్టియుకె యోగ మెన్ టీం కు ఎంపిక అయినట్లు సంబంధిత అధికారులు నుంచి ఉత్తర్వులు అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.కెఐఐఎస్ యూనివర్సిటీ భువనేశ్వర్, ఒరిస్సా నందు నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో పాల్గొను జెఎన్టియుకె యోగ మెన్ టీం కు సభ్యులు గా ఆదిత్య విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమని డా ఆదిరెడ్డి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి ఎంపిక కాబడిన కె గణేష్ ను అభినందిస్తూ 5 వేల రూపాయల నగదును అందించి టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకినాడ ఎంపీ సానా కు ఘన స్వాగత పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్న కూటమి పార్టీలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉద్యోగి స్థాయి నుంచి రాజ్యసభకు ఎన్నికైన ప్రముఖ వ్యాపారవేత్త సానా సతీష్ బాబు ఆదివారం కాకినాడ రానున్నారు. అతనికి రాజ్యసభ పంపడం పట్ల పిఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్లకు ఆంధ్ర కాపు సద్భావన సంఘం హర్షం వ్యక్తం చేసింది. గురువారం కాకినాడలోని కాపు కళ్యాణమండపంలో ఆ సంఘ నేతలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ రాజ్యసభలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్న సానాకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అందువల్ల ఆయన అభిమానులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని దాసు పిలుపునిచ్చారు. చిన్నప్పటి నుంచి సతీష్ బాబుకి పదవి ఉన్నా లేకపోయినా గత 20 ఏళ్ల నుండి పేద బడుగు బలహీన వర్గాలకు తన వంతు సహాయం చేస్తూ ఒక ముద్ర వేసుకున్నారన్నారు. ఎంపీగా ఎన్నికై తొలి సారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకాలని దాసు తెలిపారు. సంఘం నేత వెన్నపు చక్రధరరావు మాట్లాడుతూ ఆదివారం ఎంపీ సతీష్ బాబు రాజమండ్రి నుంచి రాజానగరం, మురారి, జగ్గంపేట, ప్రత్తిపాడు, కత్తిపూడి మీదుగా అచ్చంపేట సెంటర్ నుండి కాకినాడ సర్పవరం సెంటర్కు చేరుకుంటారని చెప్పారు. ఈ సమావేశంలో సంఘ నేతలు దామిశెట్టి శ్రీను, కొప్పిశెట్టి శ్రీను, కోన సోమేష్ , గంగిరెడ్డి వెంకట రమణమూర్తి, పి శేతు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 నాటికి చెల్లించాలి..

### ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించుటకు అదే ఆఖరి గడువు

### గడువులోపు పన్నులు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు

### కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



2024%-%25 రెండో అర్ధ సంవత్సరం ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించుటకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు మాత్రమే అవకాశం ఉందని, 2025 జనవరి ఒకటో తేదీ నుంచి ఆస్తి పన్ను బకాయిపై 2 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే దీర్ఘకాలముగా ఆస్తి పన్ను బకాయి ఉన్న ఇళ్లు, వాణిజ్య భవనాల చరాస్తుల జప్తునకు నగరపాలక సంస్థ చట్టము 1955 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు కమిషనర్ భావన పేర్కొన్నారు. అత్యధిక ఆస్తి పన్ను బకాయిలు ఉన్న యజమానులు 576 మందికి ఇప్పటికే తుది నోటీసులు జారీ చేశామన్నారు. గడువులోపుగా పన్నులు చెల్లించని పక్షంలో ఇళ్లు మరియు వాణిజ్య భవన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇళ్ల యజమానులు వెంటనే తమ ఆస్తి పన్నులు, కుళాయి పన్నులు, అలాగే ఖాళీ స్థలాల పన్నులు డిసెంబర్ 31వ తేదీలోపు చెల్లించాలని కమిషనర్ కోరారు.

## ఈ- శ్రమ నమోదు తో శ్రామికులకు ఆర్థిక భద్రత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఈ- శ్రమ 'నమోదు కార్యక్రమాన్ని చేపట్టినందున సద్వినియోగ పరుచుకోవాలని సిఐటియు నాయకులు రాజా పేర్కొన్నారు .రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో 'ఈ- శ్రమ 'నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నెలకు 15 వేల రూపాయలు లోపు ఆదాయం గల దినసరి వేతనాలు పొందేవారు ఈ పథకానికి అర్హులన్నారు .16- 59 మధ్యస్థ వయస్సు వారు నమోదు చేసుకోవాలని అన్నారు. పాక్షికంగా దివ్యాంగులు అయితే లక్ష రూపాయలు, మరణిస్తే 2 లక్షల రూపాయలను బీమా సంస్థ కుటుంబ సభ్యులకు చెల్లిస్తుందని రాజా తెలిపారు. తేజ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, సిహెచ్ అజయ్ కుమార్, రవిశంకర్ పట్నాయక్, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి , పాల్గొన్నారు.

## చాకచక్యంగా నగల దొంగను పట్టుకున్న ట్రాఫిక్ పోలీస్ ఎన్ వి రమణ..

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ నగరంలోని ప్రముఖ బంగారు నగర దుకాణంలో పట్టపగలే చేసిన నగలతో పారిపోతుండగా ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎన్ వి రమణ పట్టుకునే వన్ టౌన్ పోలీస్ లకు అప్పగించాడు.కాకినాడ మెయిన్ రోడ్డు లో ఉన్న తనిష్క్ బంగారు నగల దుకాణంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కందికుప్ప కు చెందిన నూకల సతీష్ బుధవారం మధ్యాహ్నం ప్రవేశించి వద్దనున్న పిస్తోల్ చూపించి సేల్స్ గర్ల్ వద్ద ఉన్న కొన్ని బంగారు నగలు తీసుకుని ఉడాయించాడు. ఆమెతో పాటు షాపులో ఉన్న వారు కేకలు వేయడంతో నిందితుడు పరుగులుపెట్టగా అతడి వెనుక షాపులో ఉన్నవారు అరుపులతో పరుగులు పెడుతుంటే అటుగా వస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎన్ వి రమణ (పిసీ నంబర్ 3386) పరుగు పెడుతున్న వారిని విషయం అడిగి తెలుసుకుని వెనువెంటనే అప్రమత్తమై అతని వెనుక పరుగుపెట్టి నిందితుడు సతీష్ ను పట్టుకున్నాడు. వెంటనే సమాచారాన్ని కాకినాడ ట్రాఫిక్ వన్ సిఐ నూనె రమేష్,వన్ టౌన్ సిఐ నాగ దుర్గారావులకు తెలియజేసాడు. వారు మరి కొంతమంది సిబ్బందిని పంపారు. అతని వద్దనున్న బంగారు నగలు స్వాధీనం చేసుకుని తరలించి తమదైన శైలిలో విచారించారు. అతని వద్దనున్నది డమ్మీ ఫెస్టివల్ గా గుర్తించారు .అతను ఇంకెన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నాడో ఆరా తీస్తున్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ రమణను సీఐలు రమేష్, నాగ దుర్గారావుఅభినందించారు.తనిష్క్ సిబ్బంది ట్రాఫిక్ కానిస్టేబుల్ రమణ, సీఐలకు కృతజ్ఞతలు తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో సుమారు 500 మంది వైద్య సేవలు పొందారు. ఉచిత రక్తదాన శిబిరంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రక్త దానం చేశారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా బొకేలు కాకుండా, నోట్బుక్లు, పెన్నులు తీసుకు వచ్చి శుభాకాంక్షలు చెప్పడం జన్మది వేడుక ప్రత్యేకతను సంతరిం చుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఎంపీ కొనసాగి స్తున్న నిరంతర కృషి పట్ల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### అంబేద్కర్ పై అనుచితవ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన!

**మోకాళ్ళ పై కూర్చొని వినూత్నంగా నిరసన.షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఒంగోలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో నిన్నటి రోజు కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటాలను కాంగ్రెస్ పార్టీ జెండాలను చేబుని పెద్ద ఎత్తున మోక్కాళ్ళ మీద కూర్చొని నిరసన తెలియజేశారు. బి.జె.పి హటావో! దేశ్ కు బచావో, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి, కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలి అని నినదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ, భారతదేశం పట్ల భారతరాజ్యాంగం పట్ల బిజెపికి, అమిత్ షాకు, మోడీకి గౌరవం లేదని అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని అందువల్లనే మాటిమాటికి అంబేద్కర్ని దూషిస్తూ మాట్లాడటం బిజెపి వారికి ఫ్యాషన్ అయిందని ఇది చాలా దుర్మార్గమని అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అలాగే అతనిని కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల ఆది నుంచి బిజెపి వాళ్లు వివక్ష చూపుతున్నారని భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని అది సమంజసం కాదని అమిత్ షా నిన్న రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తిరిగి వెనక్కి తీసుకోవాలని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పాలపర్తి విజేష్రాజ్కో-ఆర్డినేటర్,సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వ ా ట్లా డ ు త ూ ఈ వీ ఎ ం ల టాంపరింగ్ ద్వారా గత పది స ం వ త్స రా లు గా అధికారంలోకి వస్తున్న బీజేపీకి ప్రజాస్వామ్యం పట్ల, రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవం లేదు. అధికార మధంతో, అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్ మాట్లాడుతూ " అంబేద్కర్ని అవమానించడం చాలా హేయమైన చర్య, అహంకారం తో నోటికి ఇష్టంవచ్చినట్టు మాట్లాడుతున్న బిజెపి నాయకులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారుఅని అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చందు నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన గొప్ప కృషి వల్లనే ఈ రోజుకి మన దేశం ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు వెళ్తుంది" అని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ కైపు వెంకటకృష్ణారెడ్డి,సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శ రవి,పార్టీ సీనియర్ నాయకులు , దళిత ఉద్యమ నేత విజయేంద్ర బహుజన్,%యాచీ% పాడు నియోజకవర్గ సెల్ అధ్యక్షులు పులిపాటి రాఘవలు. నాగులుప్పలపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి రమేష్, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లా జిల్లాని, షేక్ భాష, షేక్ నాయబ్ రసూల్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, షేక్ వలి, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లాలపైన వరి ధాన్యం

## రైతులలో ఆందోళన అల్పపీడనం ప్రభావంతో మబ్బులు, వర్షాలు





ప్రజాభూమి, జీలుగుమిల్లి

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల గురువారం తేలికపాటి వర్షాలు పడ్డాయి. ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్న తరుణం లో మబ్బులు, వర్షాలతో నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక చోట్ల ధాన్యం కల్లాలు, రోడ్లపై ఉంది. ధాన్యం తడవకుండా రైతులు బరకాలు కప్పి కాపాడుకుంటున్నారు. కొంత మంది ధాన్యాన్ని రాత్రి పగలు, తూకాలు తూసి మిల్లులకు పంపుతున్నారు.జిలుగుమిల్లి మండలంలోపలు పంచాయతీలలో, దర్భగూడెం స్వర్ణ వారి గూడెం పంచాయతీ, ములగలంపల్లి పంచాయతీ గ్రామంలో తేలికపాటి వర్షం కురవడంతో వరి రైతులు ఉరుకులు పరుగులతో బెంబేలెత్తిపోయారు. కల్లాలలో ధాన్యం కాపాడుకు నేందుకు రైతులు నానాఅవస్థలు పడ్డారు. వర్షం కురవడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో వేరుశనగతీసి ఉంచారు. మరి కొన్ని ప్రాంతాలలో కాయలు కల్లాలు పైన ఉన్నాయి. మరి కొన్నిచోట్ల వేరుశనగ పీకకుండగానే మొలకలు వస్తున్నాయి. ఏది ఏమైనా అకాల వర్షంతో ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పంటలను కాపాడుకుంటున్నారు.

# సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ - మోటార్ సైకిల్ స్వాధీనం

ప్రజా భూమి, చింతలపూడి



చింతలపూడి మండలంలో నాటు సారా పైన విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ పి అశోక్ చెప్పారు . ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల చింతలపూడి మండలం తళార్లపల్లి గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా తలార్లపల్లె గ్రామమునకు చెందిన ఇస్లావతు కొండ అను వ్యక్తి స్వయంగా పులిసిన బెల్లపు ఊటతో నాటు సారాయి తానే స్వయంగా తయారు చేసుకొని అతని సొంత హీరో హోండా మోటార్ సైకిల్ వాహనం పై నాటు సారాయి ని రవాణా చేస్తూ ఫాతిమాపురం అడ్డ రోడ్డు దగ్గర ప్రదేశము లో అతని వద్ద నుండి (10) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని, అతనిని అదుపులోనికి తీసుకున్నామని చెప్పారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.,అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ మహేష్ కుమార్ కృషివల్లే నేడు రైతులకు పామాయిల్ ధర 20వేలరూపాయలు



ప్రజాభూమి,టి.నరసాపురం.

పామాయిల్ రైతులకు వరప్రదాత ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ అని పిన్నమనేని మురళి కొనియాడారు. ఈసందర్భంగా మక్కినవారిగూడెంలో పిన్నమనేని మురళి (రైతు) మాట్లాడుతూ గతంలో పామాయిల్ ధర సరాసరి 12000-13000 ఉండేదని దీంతో రైతులు ఆందోళన చెందే వారిని తెలిపారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వంలో ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఎన్నిక కావడం తో ఏలూరు పార్లమెంటు సభ్యులుగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి రైతుల సమస్యలపై అవగాహనతో కేంద్రం దృష్టికి ఢిల్లీ పెద్దల వద్ద కు పార్లమెంటులో తీసుకువెళ్లి పామాయిల్ ద దిగుమతుల పై 27.5 శాతం సుంకం విధింపు ద్వారా రేటు పెంపుదలకు ఎంపీ మహేష్ కుమార్ కృషి చేశారని తెలిపారు. పార్లమెంటు సభ్యులు మహేష్ కుమార్ కృషివల్లే నేడు రైతులకు పామాయిల్ ధర 20వేల రూపాయలు దక్కిందన్నారు. ఏలూరు పార్లమెంటుకు ఎంపీ మహేష్ కుమార్ ఎన్నిక కావడం గర్వకారణం అని రైతులు తరపున అభినందనలు తెలిపారు.

# రైతు సమస్యలను నివృత్తి చేయడానికే రెవిన్యూ సదస్సులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ముఖ్య ఉద్దేశం రైతులకు ఉన్న సమస్యలను నివృత్తి చేయడానికి, పరిష్కరించడానికి ఉపయోగ్పడతాయని, తహసిల్దార్ సరస్వతి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు. జరిగిన ఈ సదస్సులో ఆర్ అండ్ ఆర్, ల్యాండ్ టు ల్యాండ్, రేషన్ కార్డులు, పించన్లు తదితర సమస్యల పై స్థానికులు వినతులను అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ ఎం రామకృష్ణ, ఏ ఎస్ డి ఎస్ స్టాఫ్, ఫారెస్ట్ అధికారులు, విఆర్ఓ లు, సర్వేయర్, విలేజ్ సర్వేయర్ లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేంజర్ విలేఖరి పై దురుసుగా మాట్లాడినందుకు నిరసన

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వాహనంలో భారీగా టేకు కలప పట్టుబడ్డ కేసు విషయమై నిజ నిర్ధారణ కోసం ఏటపాక ప్రతిపక్షం పత్రికా ప్రతినిధి అజయ్ కూనవరం రేంజర్ కి ఫోన్ చెయ్యగా, రేంజర్ దురుసు ప్రవర్తనతో అక్రిడేషన్ కార్డు ఉంటేనే తనతో మాట్లాడాలని, కార్డు తీసుకుని తమ కార్యాలయానికి రావాలని, లేదంటే సమాచారం అడగవద్దు, మా కార్యాలయానికి రావద్దు అంటూ జర్నలిస్టు అజయ్ పై దురుసుగా మాట్లాడిన రేంజర్ పద్ధతికి నిరసనగా వి.ఆర్.పురం వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం రేఖపల్లి టీ టైమ్ ఆవరణలో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేంజర్ తన అహాన్ని ప్రదర్శిస్తూ అక్రిడేషన్ కార్డు ఉందా? ఉంటేనే మీరు మా కార్యాలయానికి రండి లేకుంటే రావద్దు అనడం పత్రిక రంగాన్ని కించపరిచి మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. దీంతో సదరు రేంజర్ వ్యవహార శైలిపై జర్నలిస్ట్ అజయ్ పట్ల దురుసుగా ప్రవర్తించిన రెంజర్ సదరు పత్రిక విలేఖరి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివిజన్ స్థాయి లో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మస్కపల్లి సత్తిబాబు, గోలి వికాస్, దాన్నాన రామారావు, ఎక్కేలా నాగేంద్ర బాబు, కప్పల కృపారావు, గుటాల వెంకటేష్, కోట్ల నరేష్, బండిమహేశ్, ఎడ్ల విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# హర్షిత స్కూల్ ఎపిసోడ్లో రాణి కోసం సిఐడి బృందాలు విస్తృత గాలింపు

**ఏ టు రాణి భర్త ధర్మరాజు**

**ఏ సిక్స్ రాణి తమ్ముడు అరెస్టు**

**హర్షిత స్కూల్ ఎపిసోడ్లో అరెస్టుల పర్వం ప్రారంభం**







ప్రజా భూమి ప్రతినిధి, తడికలపూడి

నందిగామ రాణి అనేక అవతారాలలో హర్షిత స్కూల్ లో ఎన్నారై లను స్థానికులను బురిడీ కొట్టించింది. ఇన్నేళ్ల తర్వాత పాపం పండి సిఐడి కి దొరికి కటకటాల పాల్లోకి వెళ్తున్నట్లు తెలియడంతో చుట్టుపక్కల ప్రజానీకం, ఆమె కబంధహస్తాలు నలిగిన వారు డబ్బులు పోయిన ఇబ్బంది పడ్డ, పస్తులున్న నేడు ఒక్కొక్కరు అరెస్ట్ అవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాపం ఎంతకాలం దాగదానడానికి హర్షిత స్కూల్ లోని పాపాలే ఉదాహరణ. స్థానికులు వదిలేసిన ఎన్నారైలు మాత్రం పట్టు వదలను విక్రమార్కుల్లా రాణి బృందాన్ని ఒక్కొక్కరిని కటకటాల్లోకి పంపిస్తున్నారు. ఇటీవల సిఐడి బృందం హర్షిత స్కూల్ కి వచ్చినప్పుడు వారికి సైతం సినిమా చూపించింది. విద్యార్థులను అడ్డం పెట్టుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు పిల్లలతో సిఐడి కి వ్యతిరేకంగా నినాదాలు చేయించింది. వీరికి తోడు విద్యాశాఖ కూడా చెయ్యి కలిపి వంత పాడారు. ఏదైతేనేమి ఆంజనేయుడు ముందు పిల్లి మొగ్గలా ఉన్నాయి. రాజమండ్రి నుండి సిఐడి బృందం కామవరపుకోట మండలం చేరుకొని రాణి అనిచెర్ బృందాన్ని తడికలపూడి పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి సాయంత్రం వరకు విచారించారు. రాత్రి రాజమండ్రి సిఐడి ఆఫీస్ తీసుకుని వెళ్లి రాణి భర్త ధర్మరాజును, తమ్ముడుసురేష్ ని అరెస్టు చేసినట్లు సిఐడి డి.ఎస్.పి వై శ్రీనివాసరావు చెప్పారు.

హర్షిత స్కూల్లో కేసులో ఏడుగురు పైన కేసు నమోదు కుచ్చుటోపి పెట్టిన కేసులో సిఐడి ఆధ్వర్యంలో ఏడుగురిని విచారించవలసిందని సిఐడి డి.ఎస్.పి చెప్పారు. ఇందులో ప్రధాన ముద్దాయి నందిగం రాణి, ఏటుగా భర్త నందిగం ధర్మరాజు, ఏ త్రీ గా రాణి కూతురు నందిగం లక్ష్మీహర్షిత, ఏ ఫోర్ గా తమ్ముడు గవిరి ని కృష్ణారావు, ఏ ఫైవ్ గా మరో తమ్ముడు జి రమేషు, ఏ సిక్స్ గా జి సురేష్, ఏ సెవెన్ గా జి యాగనవల్లి, నిందితులుగా ఉన్నారు. వీరందరిని విచారించి ఒక్కొక్కరిని కటకటాలు పంపించడమే తరువాయి.ఏ వన్ నందిగం రాణి పరారు నందిగామ రాణి కోసం సిఐడి బృందాలు విస్తృత గాలింపు. ఉభయ రాష్ట్రాలలో తెలుగు వారితోపాటు ఎన్నారైలు 65 మంది నుండి 33 కోట్ల రూపాయలు కాజేసిన నందిగామ రాణి సిఐడి బృందాలకు మూడు చెరువుల నీరు తాగిస్తుంది. కనిపించినట్టే కనిపించి కనుమరుగైపోతుంది. ఏది ఏమైనా హర్షిత స్కూల్ పేరుతో టోకరా వేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టిన పరిస్థితి. ఇప్పటికే స్కూలుకు సంబంధించి, స్థలానికి సంబంధించి, ఎన్ని రకాలుగా లెక్కించిన పట్టుమని 10 కోట్ల రూపాయలు కూడా దాటడం లేదని తెలుస్తుంది. మిగిలినదంతా బ్యాంకులో డిపాజిట్లు, ఇతర ప్రాంతాలలో కొనుగోలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. ప్రధాన నిందితురాలైన రాణిని విచారించిదే తప్ప వెలికిరావు. ఇప్పటికే స్థలాలు పైన, స్కూల్ పైన, ఎన్నారైలు డిగ్రీ పొందున్నారు. ఏలూరు జిల్లా కోర్టులో ప్రవేశపెట్టి, జైలుకు తరలించిన ఉన్నట్లు చెప్పారు.

# సత్య సాయి నీటి సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల ఇవ్వాలి అంటూ కలెక్టర్ కి వేడుకోలు!

## నియోజవర్గ సమస్యలపై ఏ కరువు! పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం సత్యసాయి నీటి సంస్థ ఉద్యోగులకు 9 నెలల జీతాలు ఇవ్వాలంటూ పోలవరం శాసనసభ్యులు బాలరాజు ఏలూరు కలెక్టర్ వెత్రి సెల్వి మెమొరడం అందజేశారు.సత్సంగ్ మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య సుమారు వంద మంది 2021 సంవత్సరములో జూన్ 15 నుండి ఆగష్టు 1 వరకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారి నుండి ఒకటిన్నర నెలలు అలాగే ఈ ఏడాది అనగా 2024 లో మే 1 నుండి నేటి వరకు అనగా 19.12.2024 వరకు కాంట్రాక్టర్ తాళ్ళ సత్యనారాయణ నుండి జీతాలు పెండింగ్ లో ఉన్నాయి..మొత్తం సుమారు 9 నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నాయని జీతాలు బకాయిలుగ ఉండడంతో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దృష్టికి ఈ అంశాన్ని తీసుకురావడం జరిగింది.దీనిపై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నేడు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద కలెక్టర్ వెత్రి సెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్యసాయి సంస్థ ఉద్యోగుల జీతా బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ అంశంపై కలెక్టరు వెత్రీ సెల్వి సానుకూలంగా స్పందించి వెంటనే జీతా బకాయాలను విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.గిరిజన సంక్షేమ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సుదూర ప్రాంతంలోని చిత్తూరు, కడప, కర్నూలు, జిల్లాల్లో కే.ఆర్.పురం నుండి ఉపాధ్యాయులు మరియు సిఆర్ట్ లను డిప్యూటేషన్ వేసి ఉన్నందున సదరు ఉత్తర్వులను నిలుపుదల చేయుట గురించి కలెక్టర్ దృష్టి తీసుకువెళ్లడం జరిగింది..దీనిపై కలెక్టర్ వెత్రి సెల్వి సానుకూలంగా స్పందించడం జరిగింది.అనంతరం నియోజవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు.

# గిరిజనులకు హెల్త్ ఏటీఎం ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి గిరిజనుల సమస్యలు తీసుకువెళ్లిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



గిరిజనులకు హెల్త్ ఏటీఎం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కోరారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ, ఆర్టీజీఎస్, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ తో ఆయన నివాసంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మంత్రి లోకేష్ తో మాట్లాడుతూ గిరిజనులకు హెల్త్ ఎటిఎం ఏర్పాటు చేయాలని అదేవిధంగా పోలవరం నిర్వాసితుల సమస్యలు గురించి వివరించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ ఎస్ ఎఫ్ టి సి కింద గిరిజనులకు ఇచ్చే (వాహనాలు ... ఇతర వస్తువులు) పథకాల పంపిణీ మంత్రి చేతుల మీదగా అందజేయవలసిందిగా కోరినట్లు చెప్పారు. దీనికి మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి, తప్పకుండా గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తానని హామ ఇచ్చినట్లు చెప్పారు. నిర్వాసితుల సమస్యలను కూటమి ప్రభుత్వం ద్వారా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి చెప్పినట్లు తెలిపారు. బొరగం వెంట వేలేరుపాడు మండలంకు చెందిన జాగర్లమూడి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలనుఅందించాలి

**ఎస్సి ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధికారులను కోరారు.**






ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటలో భాగంగా ఆయన గురువారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ హాలులో ఉమ్మడి జిల్లాలో భాగమైన నాలుగు జిలాలకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించి, ఆయా ఉప కులాల ప్రజల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞప్తులను స్వీకరించారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ ప్రజల గణాంకాలను ఏక సభ్య కమీషన్ చైర్మన్ కు వివరించారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం జనాభా 52,85,824 మంది ఉండగా, ఇందులో 9,57,302 మంది (18.11 శాతం) ఎస్సి జనాభా ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి జిల్లాలో అక్షరాస్యత 70.50 శాతం ఉండగా, ఎస్సి కులాల జనాభాలో అక్షరాస్యత 69.37 శాతంగా ఉందని, పురుషలలో 72.96 శాతం, మహిళలలో 65.79 శాతం అక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. ఎస్సీలలోని 59 ఉపకులాలకుగాను, జిల్లాలో 44 ఉపకులాల ప్రజలు ఉన్నారని, వీరిలో ప్రధానంగా 68.507 శాతం మాల, మాల అయ్యవారు వర్గం, 22.132 శాతం మాదిగ వర్గం, 4.873 శాతం ఆది ఆంధ్ర వర్గం, 1.556 శాతం రెల్లి వర్గం ప్రజలు ఉండగా మిగిలిన ఉప కులాలలో ఒకటి కంటె తక్కువ శాతం ఉన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా అంతటా విస్తరించిన ఎస్సీ జనాభా, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది అంశాలలో వారి స్థితిగతులను, ప్రభుత్వ పథకాల ద్వారా వారికి లభిస్తున్న తోడ్పాటు గురించి కలెక్టర్ కమీషన్ కు వివరించారు.

అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్ ను ఏర్పాటు చేసిందని, 2011 జనాభా ఆధారంగా పూర్వ 13 జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖలలో పనిచేస్తున్న ఎస్సి ఉద్యోగల వివరాలను, కాడర్, ఉపకులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. జడ్పి సిఈఓ, డిపిఓలు స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిధ్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని కోరు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీ సమాచారాన్ని డిఈఓ, డిఆర్డిఏ, మున్సిపాలిటీ, ఆర్టిసి తదితర శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు.

## ఎస్ ఆర్ ఎమ్ టి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలి -ఎమ్మెల్యే నానాజీకి అడబాల వినతి

ప్రజాభూమి, కాకినాడ రూరల్



రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో ఎస్ ఆర్ ఎమ్ టి సంస్థ సి ఎస్ ఆర్ నిధులు రూ. 40 లక్షలతో నిర్మించిన ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించాలని కోరుతూ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. రమణయ్యపేటలో ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నానాజీకి అడబాల వినతి పత్రాన్ని అందజేశారు. 2016లో ఆసుపత్రిని నిర్మించారని ఇప్పటికీ సుమారు 8 సంవత్సరాల అయిందని అప్పటినుండి ఆ ఆసుపత్రి నిరుపయోగంగా ఉందని అన్నారు. కాకినాడ రూరల్ మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండలానికి శివారు గ్రామమైన పండూరు లో ఉందని అన్నారు. రమణయ్యపేట తదితర గ్రామ ప్రజలకు ఆ ఆసుపత్రి అందుబాటులో లేక పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వెళుతున్నారని అన్నారు. ఈ ఆసుపత్రిలో ఒక వైద్యున్ని, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టును నియమించడం వల్ల రమణయ్యపేట గ్రామం తో పాటు వలసపాకల , వాకలపూడి, సర్పవరం, తిమ్మాపురం తదితర గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే నానాజీకి ఇచ్చిన వినతి పత్రంలో అడబాల పేర్కొన్నారు. వైద్య శాఖ మంత్రితో సంప్రదించి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీని ఇచ్చారు.

## హెూరాహెూరీగా జరిగిన బాక్సింగ్ పోటీలు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక ఆర్ఆర్ బి హెచ్ఆర్ గవర్నమెంట్ హై స్కూల్ లో ఈరోజు ఉదయం 10 గంటలకు 8వ రాష్ట్రస్థాయి మెన్ బాక్సింగ్ పోటీలు పిఠాపురం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్. ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ వెంకటేశ్వరరావు. ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బి ఎ లక్ష్మణ్ దేవ్. కోశాధికారి కే శ్రీనివాసరావు. టెక్నికల్ కమిటీ చైర్మన్ డి నాగేశ్వరరావు ప్రారంభించారు ఈ పోటీలకు రాష్ట్ర నలముల నుండి 150 మంది బాక్సర్స్ పాల్గొన్నారు 50 మంది కోచ్ మేనేజర్స్ టెక్నికల్ ఆఫీసర్స్ కలిపి 50 మంది మొత్తం 200 మంది ఈ పోటీల దగ్గర పాల్గొన్నారు అని పోటీలు నిర్వహణ కార్యదర్శి పి లక్ష్మణరావు తెలిపారు సెమీఫైనల్ బాక్సింగ్ మ్యాచెస్ ని పిఠాపురం మున్సిపల్ చైర్మన్ సూర్యవతి రామారావు వైస్ చైర్మన్ పద్మ బుజ్జి పిఠాపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వి కేశవరావు హై స్కూల్ హెచ్ఎం రామకృష్ణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ చైర్మన్ వి రామన్న రాజు అధ్యక్షులు ఇమిడిసేట్ నాగేంద్ర కుమార్ కోశాధికారి బి నవీన్ పాల్గొన్నారు అని పోటీలు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి లక్ష్మణరావు తెలిపారు

## డీసీ చైర్మన్ సోము సత్తిబాబుని సత్కరించిన మున్సిపల్ కౌన్సిలర్లు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిఠాపురం మున్సిపల్ కౌన్సిలర్లు అల్లవరపు నగేష్ రాయుడు శ్రీనుబాబు కోళ్ల బంగారు బాబు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నల్లా శీను పంపను పోయిన అన్నపూర్ణ మర్యాదపూర్వకంగా ఏలేరు నీటి సంఘం మరియు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ అయిన టిడిపిసీనియర్ నాయకులు సోమ సత్తిబాబు మీ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల సాల్వతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్టేట్ కోప్ప వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు కోడిగుడ్లు పెద్ద రాజా దొర బుజ్జి రమేష్ పాల్గొన్నారు

## హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలిఐలాజ్ డిమాండ్

ప్రజాభూమి ప్రత్తిపాడు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరిం చుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్, ఐలాజ్ డిమాండ్ చేసింది. హెూం మంత్రి ప్రకటన దేశంలో విద్వేషాలకు కారణం అవుతుందని, ఆయన వ్యాఖ్యలు తీవ్ర బాధ్యతా రాహిత్యం అని ఐలాజ్ ఒక ప్రకటనలో ఖండించింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వేచ్ఛకోసం, అన్ని రకాల అణిచివేతలకు వ్యతిరేకంగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పాత్ర ప్రముఖమైనదని, కుల నిర్మూలనకు వ్యతిరేకంగా, సమానత్వానికి సంబంధించి ప్రగతిశీల దృక్పథాన్ని రూపొందించి కార్మిక వర్గానికి వెన్ను దన్నుగా నిలిచిన ఒక గొప్ప న్యాయవాదిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అటువంటి అంబేద్కర్ పై హెూం మంత్రి బాధ్యతారాహిత్య ప్రకటన చేయడాన్ని ఐలాజ్ తీవ్రంగా ఖండిస్తుంది. అంబేద్కర్ కలల రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడాన్ని ఈ సందర్భంగా ఐలాజ్ గుర్తు చేస్తుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉప సంహరించు కోవాలని ఐలాజ్ డిమాండ్ చేస్తుంది.

## ఎమ్మెల్యే సత్య ప్రభను సన్మానించిన తిరుమలి టిడిపి శ్రేణులు నూతన నీటి సంఘం కార్యవర్గం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం, తిరుమాలి గ్రామ టిడిపి నాయకులు పసల సూరి బాబు ఆధ్వర్యంలో పెరు మాళ్ళరాజు చెరువు చైర్మన్ పసల రామారావు, మెంబర్లు పసల ఆదినారాయణ, ఏనుగు గంగ తదితరులు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనముగా ఎన్నికైన సాగు నీటి సంఘం అధ్యక్షులు, మెంబర్లను ఎమ్మెల్యే చర్చి ప్రభ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ నూకరాజు, తోట శివరామకృష్ణ, కూరాకుల నాగరాజు, ఇనకొండ అయోధ్య, తోట దొరబాబు, నూకలబంతి వెంకటేశ్వరరావు, నర్సే లోవ తదితరులు పాల్గొన్నారు.



## ఆరు జంటలకుజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 120,000 రూపాయలు పెళ్లి కానుక అందజేత

### పేదింటి ఆడబిడ్డలు నా కుటుంబం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్120,000 రూపాయలు పెళ్ళికానుక అందించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా అందిస్తామని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని నవీన్ తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి నేను ఇచ్చిన హామీ మేరకు ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జగ్గంపేట మండలం జే కొత్తూరు చెందిన బి చిన్నారి, మన్యం వారి పాలెం గ్రామానికి చెందిన జి దుర్గాభవాని కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికి చెందిన ఎం సంధ్యాదేవి, గోనేడ గ్రామానికి చెందిన ఎస్ శ్రీ అరుణ గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామానికి చెందిన కె రోజా రాణి, గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కే మాధవి లకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కులను అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, నీలం శ్రీను, అడబాల భాస్కరరావు, బుర్రి సత్తిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, నకిరెడ్డి సూర్యవతి, పోట్రూ కృష్ణ, పోట్రూరాముడు, బొడ్డు బుజ్జి, మురా సత్తిబాబు, గద్దె మారుతి పాల్గొన్నారు.

## ఘనంగా కిషోర్ వికాస కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కిషోర్ వికాసం ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ అధ్యక్షతన కిషోర్ వికాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మైనర్ బాలికల పై సెక్స్ వల్ గా వేధింపులు జరుగుతున్నాయి వారికోసం ప ఫోక్సో చట్టం ఉన్నది చట్టప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుంది బాల్య వివాహాలు నిర్మూలన మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలు నిర్మూలించడానికి కృషి చెయ్యాలి అమ్మాయి వయసు 18 సంవత్సరాలు అబ్బాయిల వయసు 21 సంవత్సరం నిండకుండా వివాహాలు చేయరాదని అలా చేసిన వారిపై చర్యలు ఉంటాయని బాల్యవివాహాలకు వెళ్లిన వారిపై కూడా చర్యలు ఉంటాయని అన్నారు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సరిత మాట్లాడుతూ ఆడపిల్ల చదువు ప్రపంచాన్ని పరిపాలిస్తుందని స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఫుడ్ తినాలని బాలికలకు పౌష్టికాహారం తీసుకోవాలని ఏమవుతుంది బాల్యవివాహాలు జరపడం వలన అమ్మాయిలు బాగా బలహీన పడతారని చిన్న వయసులో వివాహాలు జరిపించవద్దని అన్నారు డిసిపిఒ సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ నైపుణ్యం ఉపాధి ఆత్మరక్షణ మానవ అక్రమ రవాణా బాల్యవివాహములు అరికట్టుట లింగ వివక్షత సంపూర్ణ ఆహారం ఆరోగ్యం నాణ్యమైన విద్య వ్యక్తిగత ఋతుస్రావ పరిశుభ్రత లైంగిక వేధింపుల నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశములపై శిక్షణ ఇచ్చినారు ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ చైల్డ్ లైన్ ఆఫీసర్ శ్రీనివాస్ ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్ ఎంఈఓ ఆర్ స్వామి వెలుగు ఏపీఎం ప్రశాంతి జగ్గంపేట సిహెచ్ డాక్టర్ ప్రణీత్ వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ లు కిషోర్ వికాసం పై ఉపాధ్యాయులకు అంగన్వాడి కార్యకర్తలకు ఏఎన్ఎం పంచాయతీ కార్యదర్శులు వెలుగు సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరిని మెమొంటో సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు

## అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి.

ప్రజా భూమి జగ్గంపేట



ఇటీవలే అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను గురువారం నాడు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. ముందుగా కామరాజుపేట పంచాయతీ శివరాం పట్నం గ్రామ జనసేన నాయకులు గాబు శివరామ కృష్ణ, కుమార్తె ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి అండగా ఉంటామని హామీ కల్పించారు. అలాగే కామరాజు పేట గ్రామంలో జనసేన పార్టీ నాయకులు రాజమండ్రపు సత్తిబాబు,తండ్రి రాజమండ్రపు శ్రీను, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా కామ రాజుపేట జనసేన పార్టీ సీనియర్ నాయకులు కురుమళ్ళ సుబ్బారావు, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి నాగేశ్వరరావు, రాజమండ్రపు పెద్ద, కంటే సత్తిబాబు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 34 రోజుకు చేరినజీడిపిక్కల కార్మికుల నిరసన:

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం లోని చిన్నింపేట గ్రామంలో ఉన్న జీడిపిక్కల కార్మికులు నిరసన గురువారానికి 34 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు యాజమాన్య ,ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోవడం జరిగిందని దీనికి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేవని దీనిపై అనుమతులు లేకుండా మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.పలుసార్లు అధికారులకు,నాయకులకు మొరపెట్టుకున్న వారిలో స్పందన ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కాపాడాలని ఉన్న పరిశ్రమను అవసరమైతే ప్రభుత్వం తీసుకొని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎ.వీరబాబు, గోవిందు,కృష్ణ రావు, ధర్మజీ, ఒ.దుర్గప్రసాద్, గోపి,లోవరాజు,శివ,జయలక్ష్మి, అన్నపూర్ణ, ఒ.దుర్గ, చంటి,శివాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో 21 తేది న జాబ్ మేళా


ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం


ఈ నెల 21 న స్థానిక వైష్ణవి కళాశాల ఆవరణలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఆళ్ల సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రముఖ కంపెనీలు టీం లీన్ కేడ్ టాంటెక్స్ గ్రామీణ లిమిటెడ్, ఆల్టోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధుల హాజరవుతారు అన్నారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ ఐటిఐ చదివిన 19 నుండి 35 సంవత్సరాల లోపు వయసు గలవారు అర్హులన్నారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు https//naipunyam.ap.gov.in లో రిజిస్ట్రేషన్ చేయించుకొని రిజూమ్ తో సహా ఈనెల 21న శనివారం హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా నాయకుని అభివృద్ధి అధికారి కొండలరావు, ఉపాధి అధికారి ఎన్ శ్రీనివాస్ లను 8688977277,8247788247,9182936777. నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించు కోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## కూటములో కుమ్ములాట ఫ్లెక్సీల కోసం వారావారిగా నినాదాలు

-వర్మ ఫ్లెక్సీ చింపిన జనసైనికులు -పవన్ కళ్యాణ్ ఫ్లెక్స్ ఉంది -అధినాయకుడు చంద్రబాబు నాయుడు ఫ్లెక్స్ లేదు కోపగించిన వర్మ -స్టేజ్ నుంచి దిగి వెళ్లిపోయిన వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి 30 పడకలు ఉన్న ఆసుపత్రిని వంద పడకలు ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని ఒక సంకల్పంతో దృఢంగా మంచి పనులు చేస్తుంటే జనసేన కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు మధ్య మాటల యుద్ధం ఏం జరుగుతుంది అని పిఠాపురం నియోజకవర్గం ప్రజలు అయోమయంలో పడ్డారు. పిఠాపురంలో కూటమి ప్రభుత్వంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమైన స్టేజ్ పై వున్న ఫ్లెక్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటో లేదని రాద్ధాంతం చేసి రచ్చ చేసిన జనసైనికులు.పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఫ్లెక్స్ లేకపోవడంతో ఇరువర్గాలు కార్యకర్తలు మధ్య నినాదాలుతో హెల్త్ సెంటర్ ఉన్న రోగుల ఒక్కసారి హడలెత్తిపోయారు ఏం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో ఈరోజు పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో డైరెక్టర్ ప్రమాణ స్వీకారం మహెూత్సవంలో చోటు చేసుకున్న గొడవ స్టేజ్ పైన పవన్ కళ్యాణ్ ఫోటో లేదని జనసేన కార్యకర్తలు గొడవ చేస్తే జనసేన పార్టీ ఇన్చార్జి మరిరెడ్డి శ్రీనివాస్ జనసేన కార్యకర్తలకి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు అయినా కార్యకర్తలు ఎవరు కూడా ఆయన మాటలకు విలువ ఇవ్వలేదు పవన్ కళ్యాణ్ ఫ్లెక్స్ వచ్చేవరకు కార్యక్రమం జరగడానికి లేదని రాద్ధాంతం చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ విధంగా కొద్దిసేపటికి పవన్ కళ్యాణ్ ఫ్లెక్స్ తీసుకొని రావడం జరిగింది ఆ ఫ్లెక్స్ ఓన్లీ పవన్ కళ్యాణ్ ఫోటో ఉన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో లేకపోవడంతో ఇది గమనించిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ స్టేజ్ పైనుంచి తిరిగి వెళ్ళిపోవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మను మీడియా సోదరులు ఎందుకు తిరిగి వెళ్తున్నారని ప్రశ్నించారు వాళ్ల నాయకుడు ఫోటో పెట్టుకున్నప్పుడు మా నాయకుడు సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో కూడా ఉండాలి కదా లేనప్పుడు నేను ఎలా ఉండగలుగుతాను అక్కడ మా కార్యకర్తలు ఎలా ఉండగలుగుతారు అందుకనే తిరిగి వెళ్ళిపోవడం జరుగుతుంది ఇలాగే నియోజకవర్గంలో చాలా చోట్ల ఇలాగే జరుగుతున్నాయి అధికారులు ఇకపై ఎవరైతే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారో ఆ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటో తప్పనిసరిగా ఫ్లెక్స్ లో కనిపించాలి లేనిపక్షంలో సస్పెండ్ చేయమని కూడా చెప్తామని వర్మ మీడియా సోదరులకు తెలిపారు. ఈరోజు జరిగిన గొడవకి కారణం ముమ్మాటికీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ తప్పే అని చెప్పడం జరిగింది అని ఆరోపించారు మళ్లీ ఇలాంటి పొరపాటు చేస్తే అధికారులు సస్పెండ్ చేయిస్తామని చెప్పారు. ప్రమాణ స్వీకారం చేద్దామనుకున్న డైరెక్టర్ వేణుం సురేష్ కాలికి ఈ తొక్కిసలాటలో ఈ తొక్కి స్వల్పంగా గాయం అయింది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి!

## కాజులూరు రెవెన్యూ సదస్సులో 19 దరఖాస్తులు

## కాజులూరు డిప్యూటీతాసిహల్దార్ శ్రీనివాసరావు




ప్రజాభూమి ,రామచంద్రపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సులు రైతులు వినియోగించు కోవాలని కాజులూరు డిప్యూటీ తాహసిల్దార్ ఎం .శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 19 దరఖాస్తులు వచ్చినట్లుగా శ్రీనివాసరావు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా ఆయన రెవెన్యూ సిబ్బంది, కూటమి నేతలతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో మ్యుటేషన్స్- 2పట్టా,ఎక్స్టెన్షన్ వేరియేషన్ ,సబ్ డివిజన్ , కోసం 15 ఇతర అంశాలపై 2 మొత్తం -19 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలియజేశారు . ఈరెవెన్యూ సదస్సులో కూటమి నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు యాళ్ళ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, విఆర్వోలు ఎం ఆదినారాయణ, మాచవరపు ఈశ్వరరావు, వీఎస్ కుమార్, కెవి సుబ్బారెడ్డి, పలువురు విలేజ్ సర్వేర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన వీసీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల క్రికెట్ పోటీలు గురువారం యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ఉపకులపతి వై శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ జి సుధాకర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ కె సుబ్బారావు, డిఆర్ లింగారెడ్డి తదితరులు హాజరయ్యారు. వీసీ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది ఇష్టపడే క్రీడ క్రికెట్ అని ఢిల్లీ నుంచి గల్లీ దాకా క్రికెట్ ను ప్రతి ఒక్కరు ఆస్వాదిస్తున్నారని అన్నారు. అటువంటి క్రీడా ఎంపికలు యూనివర్సిటీలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎంపిక కమిటీ సభ్యులను ఆయన కోరారు. చదువు తో పాటు విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా క్రీడా క్యాలెండర్ను నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించాలని సూచించారు. రిజిస్ట్రార్ జి. సుధాకర్ మాట్లాడుతూ ఎంపిక అయిన జట్టు జనవరిలో చెన్నైలోని మెడ్రాస్ యూనివర్సిటీలో జరిగే దక్షిణ భారత పురుషుల క్రికెట్ పోటీల్లో పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి వి ఎం ఫణీంద్ర, యూనివర్సిటీ అబ్జర్వర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, కోచ్ లు డేవిడ్, ఎం వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, కె. బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం!

## డి ఈఈ రత్నాలరావు.

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో అత్యవసర మరమ్మత్తులు నిమిత్తం పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు తెలియజేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాకు వెల్లడించారు శుక్రవారం ఉదయం 8.30 గం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రామచంద్రపురం మండలంలో 33/11 కెవి ఆర్ సి పి టౌన్ సబ్ స్టేషన్ లొ 11కేవి టౌన్ 2 ఫీడర్ అత్యవసర మరమ్మత్తులనిమిత్తం విద్యుత్ నిలుపుదలచేసి మెయిన్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పటల్ , మోదరన్ కాలేజ్ ,రామకృష్ణ సెంటర్ ,గవర్నమెంట్ ఆస్పత్రి మోదరన్ కాలేజ్ అంకమ్మ వారి వీధి గుబ్బల వారి పేట లో బస్టాండ్ దగ్గరలో మోదరన్ కాలేజ్, హాస్పిటల్ తదితరచోట్ల నిలుపుదల చేయనున్నట్లు రత్నాలరావు తెలిపారు. ఆయా ప్రాంతాలలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

# వైసీపీ ఇన్చార్జ్ సూర్యప్రకాష్ మృతుల కుటుంబాలకు పరామర్శ!

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ కాజులూరు మండలంలో పలు చోట్ల మృతుల కుటుంబాలను పరా మర్శించారు.



మండలానికి కోలంక గ్రామంలో అనారోగ్య కార ణంతో మరణించిన పిల్లి వెంకన్న కుటుంబాన్ని పరా మర్శించి సంతా పం వ్యక్తం చేశారు, అలాగే కుయ్యేరు గ్రామంలో మేకల వాడపల్లి కుటుంబాన్ని పరామ ర్శించి సంతాపం వ్యక్తం చేశారు.ఆయన తోపాటు కుయ్యేరు సర్పంచ్ పిల్లి కృష్ణ మూర్తి ,ఎం. సత్య నారాయణ నందికోళ్ల ,కొండబాబు, సురేంద్ర , చిన్నారి ఉన్నారు.

# రాంబాబు కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ప్రజాభూమి గండేపల్లి .



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ దారా రాంబాబు కి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ %d% మ్యానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం),కర్నూల్ నుంచి డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తి దారా రాంబాబు అని ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా మువ్వల పుల్లారావు నేతృత్వంలో రాంబాబు సమర్పిం చిన సోలార్ థర్మల్ ఎనర్జీ అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. రాంబాబు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను క్యాబినెట్ పదవి నుంచి తొలగించాలి!

## ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.

ప్రజాభూమి, రామచంద్రపురం



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను క్యాబినెట్ పదవి నుండి తొలగించాలని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, పీ.డీ.ఎస్ .యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి .సిద్దు, జై భీమ్ సంక్షేమ సేవా సంఘం నాయకులు గుబ్బల శ్రీను, వెంటపల్లి రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు నూకల బలరాం తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత ప్రజల మహాత్ముడు దళిత, ఆదివాసి, బహుజన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మనువాద, మతోన్మాద కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో ఎగతాళిగా, అహం కారంగా మాట్లాడడం దుర్మార్గమైన, దారుణమైన అహంకార చర్య అని అన్నారు. అంబేద్కర్ ను అవమానిం చడం అంటే దేశ ప్రజలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం ప్రజలకు అందిం చారని. అటువంటి మహాత్ముడును పార్లమెంట్ సాక్షిగా కించపరచడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని , పార్లమెంట్ క్యాబినెట్ పదవి నుంచి తొలగించాలని, బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు చింత రాజారెడ్డి, కెవిపిఎస్ సత్తిబాబు, కె.సింహాద్రి, డి.అబ్రహం, కె.సత్తిబాబు, పి.బాలకృష్ణ, జి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# వాయు కాలుష్యము నివారణ కోసం సంస్థాగత నిర్మాణం చేపట్టాలి- కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గాలిలో కాలుష్యాన్ని తగ్గించడానికి సంస్థాగత నిర్మాణం చేపట్టాలని, ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులతో ఒక ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం కలక్టర్ ఛాంబర్ లో వాయు కాలుష్యము పై "జాతీయ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం " కాలుష్య నియంత్రణ మండలి, ఆర్ ఎమ్ సీ, రవాణా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కార్యాచరణ ప్రణాళిక పై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాయు కాలుష్యము ను సమర్థవంతంగా నివారించడంలో ఉత్తమమైన పద్ధతులను అమలు చేయాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అందజేసే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆచరణలో పెట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. వాయు కాలుష్యము తెలుసుకునేందుకు చేపడుతున్న చర్యలు పై కలెక్టరు వివరాలు తెలుసుకున్నారు. జైపూర్, న్యూ ఢిల్లీ తదితర నగరాలలో వాతావరణ కాలుష్యనియంత్రణ కు అమలు చేస్తున్న తీరు పై చర్చించడం జరిగింది. వాహనాల నుంచి కాలుష్యం వలన, వ్యర్థ పదార్థాలు సంప్రదాయ పద్ధతుల్లో కాకుండా కాల్చి వెయ్యడం, ముఖ్యంగా నిరుపయోగం గా ఉన్న వ్యవసాయ వ్యర్థాలను కాల్చి వెయ్యడం వలన వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉంటుందన్నారు. అదే సమయంలో వ్యవసాయ వ్యర్థాలు కాల్చడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశం ఉందన్నారు. ఇథనాయిల్, తదితర పరిశ్రమలకు వ్యవసాయ వ్యర్థాలు సరఫరా విధానం పై అధ్యయనం చెయ్యాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల పరిధిలో వస్తున్న చెత్త నుంచి ఆదాయం సృష్టించి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. ఇందు కోసం కేంద్రం ద్వారా వస్తున్న నిధులను ఇతర శాఖల కు బదలాయింపు ప్రక్రియ, వాయు కాలుష్యము నివారణా మార్గాలు కోసం కెపాసిటీ బిల్డింగ్" సంస్థాగత నిర్మాణం " కొరకు అనుబంధ శాఖల సమన్వయంతో మాత్రమే సాధ్యం అవుతుందని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. కాలుష్యనియంత్రణ అధికారులు వివరాలు తెలియ చేస్తూ, వాయు కాలుష్యము కార్బన్ ఉద్గాతాలు పరిణామం ప్రతి ఏటా కనీసం రెండు శాతం తగ్గాలని, అందుకు అనుగుణంగా కేంద్రం ఇచ్చే గ్రాంటు పెంచే అవకాశం ఉందన్నారు. నగరంలో ఎయిర్ క్వాలిటీ కంట్రోల్ 46 శాతం ఉందని అధికారులు తెలిపారు. 0 నుంచి 50 శాతం వరకు ఉండవచ్చు అని మార్గదర్శకాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు అంశాల ఆధారంగా నిధుల కేటాయింపు ఉంటుందని, ఎండ్ టూ ఎండ్ రోడ్స్ నిర్వహణ, బ్లాక్ వోల్స్, గ్రీనరీ, విద్యుత్ వాహనాలు వాడకం , ఘన వ్యర్థాల నిర్వహణను మార్చడం వంటి నిర్వహణా సామర్థ్యం పై ఆధారపడి ఉంటుందన్నారు.వ్యవసాయ వ్యర్థాల తో పాటు, మైన్స్ రంగం నుంచి వొచ్చే వాయు కాలుష్యము పై కూడా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ఎమ్. శంకర రావు, కేంద్ర ప్రభుత్వ కాలుష్య నివారణ సలహాదారు ఏ. కోమలి, ఆర్.ఎమ్.సి ఎస్ఈ జి. పాండురంగారావు , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా పరిశ్రమల సహయ సంచాలకులు ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఈ-పాస్ పరికరం ద్వారా చెక్ పోస్టు వద్ద డిజిటల్ వసూళ్ళు ప్రారంభం

**జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు**

**జేసీ. ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పి డి వెంకటేశ్వరరావు**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పన్నుల వసూళ్ల ను ఇకపై డిజిటల్ విధానంలో చేపట్టేందుకు పైలట్ ప్రాజెక్టుగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు ఈ చెక్ పోస్ట్ వద్ద నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలియ చేశారు.గురువారం కొవ్వూరు వ్యవసాయ మార్కె ట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద ఏర్పా టు చేసిన పైలట్ ప్రోజెక్ట్ "ఈ పోస్ " యంత్రాన్ని జేసీ. ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాము డు మాట్లాడుతూ కొవ్వూరు గమన్ బ్రిడ్జి వంతెన వద్ద గల ఏ ఎమ్ సీ చెక్ పోస్టు వద్ద సెస్ వసూళ్లను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పేమెంట్ ప్రక్రియను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఈ తరహాలో తొలిసారిగా మన జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రప్రథమం గా ప్రారంభించుకున్నా మన్నారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రయోగాత్మకంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో ఏ ఎమ్ సి ఆధ్వర్యంలో నిర్వహించే 12 చెక్ పోస్టు లలో అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలకు అవకాశం లేకుండా ఈమేరకు ప్రతిపాదన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. డిజిటల్ నగదు చెల్లింపు లని నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, అందువల్ల టోల్ గేట్ వద్ద ఆర్థిక అక్రమాలకి చెక్ పెట్టడం సాధ్యం అవుతుందని తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ అధ్వర్యంలో ఈ పోస్ పరికరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా శాసనసభ్యు లు ముప్పిడి వెంకటేశ్వర మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేటప్పుడు మార్కెట్ కమిటీ కట్టే పన్ను గతంలో నగదు రూపంలో చెల్లింపులు జరిగేవన్నారు . కూటమి ప్రభుత్వం రైతుల ప్రజల పక్షపాత ప్రభుత్వము అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గాడిలో పెట్టేందుకు అన్నీ విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇక నుంచి పన్ను వసూళ్లు డిజిటల్ నగదు రూపంలో రైతులు చెల్లించాల్సి వస్తుందన్నారు. కొవ్వూరు ఏ. యం.సి ద్వారా ఈ ఏడాది రూ. ఒక కోటి అరవై లక్షల 60 రూపాయలు పన్ను వసూళ్ల రూపంలో వసూలు అయిందని అన్నారు. కాపవరంలో అసంపూర్తిగా ఉన్న గోదాము నిర్మాణాన్ని పూర్తి చేసి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాణి సుష్మిత, తహసిల్దార్ , ఏడి మార్కెటింగ్, ఎం. సునీల్ వినయ్, ఉన్నత శ్రేణి కార్యదర్శి టి. శ్రీనివాసులు, యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్ హెడ్, సత్య సురేష్, మిత్రా సంతోష్ కుమార్, యం. నాయకులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరప నేని చిన్ని, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మద్దిపట్ల శివ రామకృష్ణ, ఎస్ రంజిత్, యామిగిరి వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, టీవీ రామారావు, పెనుమాక జయరాజు, వి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాటిల్ షెడ్స్ పనుల పురోగతి లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఏ పి వో లకి షో కాజ్ నోటీసులు

## ఉపాధిహామీ పథకం పనులపై కలెక్టరు పి ప్రశాంతి సమీక్షా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అల్పాదాయ వర్గాల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం కోసం నిర్దేశించిన ఉపాధిహామీ పని దినాలు నూటికి నూరుశాతం సాధించాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డ్వామా క్షేత్ర స్థాయి అధికారులతో పని తీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం కింద డిసెంబర్ నెలాఖరు నాటికి జిల్లాకి కేటాయించిన 44 లక్షల పని దినాలు లక్ష్యం లో ఇప్పటి వరకూ 42 లక్షల 90 వేలు పూర్తి చేశారని, ఈనెలాఖరు నాటికి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అదే సమయంలో సగటు వేతనం రూ.256 లుగా చెల్లిస్తున్నామని, ఈ మొత్తం 300 రూపాయల వరకు చేరేలా పనుల గుర్తింపు ఉండాలన్నారు. రంగంపేట, సీతానగరం ఎపివో లు లక్ష్యాలు సాధించక పోవడం పై వివరణ కోరారు. పనితీరు మెరుగు పరచక పోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్యాటిల్ షెడ్స్ పనుల కోసం నిర్దేశించిన 715 షెడ్స్ పనుల లో ఇప్పటి వరకు 73 పూర్తి కాగా, 40 రూఫ్ లెవెల్, 150 బేస్మెంట్ లెవెల్ , 386 ఫౌండేషన్ లోనే ఉండడం పై వివరణ కోరారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రంగంపేట , కోరుకొండ , నల్లజర్ల ఎపీఓ లకి షో కాజ్ నోటీసు ఇవ్వాలని డ్వామా పిడి ని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ రహదారి పనులు నూరుశాతం జనవరి 12 కల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. 645 సీసీ రోడ్లు నిర్మాణం పనులలో 51 పూర్తి కాగా, 169 లేయర్ వరకూ వచ్చాయని, వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా గుర్తించిన వెండర్ లు సమాంతరంగా పనులు చేపట్టడం పై మండల స్థాయి అధికారులు పర్యవేక్షణా చేపట్టాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనుల విషయంలో సరైన పర్యవేక్షణ కొరవరడం పై కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ ఏ. నాగ మహేశ్వర రావు, ఎపిడి, డివిజన్ పరిధిలో ఇంజనీర్లు, ఎపిఓ లు పాల్గొన్నారు.

# త్వరలో కాకినాడ బీచ్ పార్కులోకి సందర్శకులను అనుమతి ఇస్తాం

## కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కొడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బీచ్ పార్కు లోనికి త్వరలో సందర్శకులను అనుమతించడం జరుగుతుందని చైర్పర్సన్ తుమ్మల బాబు, వైస్ ఛైర్మన్ భావన తెలిపారు.కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్అథారిటీ కమిటీ సమావేశం గురువారం చైర్మన్, తుమ్మల రామస్వామి (బాబు) అధ్యక్షతన నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు అనగా, కాకినాడ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ ఎస్ పి సి ఏ (జంతు హింస నివారణ సంఘం) లో మౌలిక సదుపాయాల కల్పన మరియు కాకినాడ బీచ్కు మరిన్ని మెరుగులు దిద్దుట ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మరిన్ని నిర్మాణాలు తదితర అంశాలకు అనుమతులు ఇచ్చారు. ప్రతిష్టాత్మకమైన టీ యూ 142 ఎం యుద్ధ విమాన ప్రదర్శనకు ఎంట్రీ టికెట్ ధర నిర్ణయించారు.ఈ సందర్భంగా చైర్మన్, తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరుకు కాకినాడ బీచ్ పార్క్ ప్రజల సందర్శనార్థం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడా వైస్



చైర్ పర్సన్ భావన,సెక్రటరీ కాళీ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి కాకినాడ, జిల్లా పర్యాటక అధికారి, కాకినాడ జిల్లా., కాకినాడ, జనరల్ మేనేజర్, డి ఐ సి పర్యావరణ ఇంజనీర్, కాలుష్యం కంట్రోల్ బోర్డ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

ఎగువ లింగాల లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సిజనల్ వ్యాధుల గురించి మరియు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ల్యాబ్ రేటరీని సందర్శించి రికార్డులు పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ను మలేరియా, డెంగ్యూ కేసులు వివరాలు అడిగి తెలుసుకోవడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్త పరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. సి. హెచ్.ఓ. శివరాం మాట్లాడుతు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాల ను ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలి అని, ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే పాటించాలి అని శివరాం అన్నారు. ఈ కార్యకమములో పి. హెచ్. ఎన్. కుసుమకుమారి ఆరోగ్య కార్యకర్త ఆదిలక్ష్మి ఆశా కార్యకర్తలు శివ నారాయణమ్మ, చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటి పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణానికి నీటిని సరఫరా చేయు నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జరుగుతున్న పైప్ లైన్ లీకేజి పనులను మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ డి. ఈ.చిదానంద రెడ్డి తో కలిసి పరిశీలించారు. పైప్ లైన్ లీకేజీలను గుర్తించాలని,వీలైనంత త్వరగా పైప్ లైన్ లీకేజి పనులను పూర్తి చేసి పట్టణ ప్రజలకు నీటిని సరఫరా చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## - పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ ను కించపరుస్తూ దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినేలా మాట్లాడినందుకు తక్షణమే ఆయన క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి రాజీనామా చేయా లని పులివెందుల నియోజవర్గ ఇంచార్జ్ ధ్రువకుమా ర్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పార్లమెంటు వేదికగా అసహనంగా అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయిపోయిందని.బీజేపీ మరోమా రు అంబేద్కర్ పై తన నైజాన్ని పార్లమెంటు వేదిక గా నిరూపించుకుందని ఆయన అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే విధంగా మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని చూస్తుంది అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ ఫలాల కారణంగా బడుగు,బలహీన వర్గాల చెందిన వారు సగర్వంగా బతుకుతున్నారు అన్నారు.అంబేద్కర్ అంటే ఫ్యాషన్ కాదని అణగారిన వర్గాల నినాదం అన్నారు.అంబేద్కర్ ను కించపరుస్తూ దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినేవిధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా కు మంత్రి పదవిలో కొనసాగే నైతిక హక్కు ఏమాత్రం లేదని ఆయన అన్నారు. తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపునడిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి పులివెందుల టౌన్

పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని విద్యుత్ జేఈ రమేష్ గురువారంఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం పులివెందుల పట్టణం లోని 33 కెవి విద్యుత్ లైన్ ల క్రింద చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందు వలన ఫైర్ స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శ్రీనివాస హాల్ రోడ్డు, జెండా మాను వీధి, రోటరీ పురం, ఉలిమెల్ల రోడ్డు, అహోబిలాపురం, ముద్దనూరు రోడ్డు, చెన్నారెడ్డి కాలనీ, నగరిగుట్ట ,చిన్నన్న రూములు తదితర ప్రాంతాలలో ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత - జేఈ శివ దినేష్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

శుక్రవారం వేంపల్లిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జేఈ శివ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవి వైయస్ రాజారెడ్డి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి శ్రీరామ నగర్ ఫీడర్ నందు రాజీవ్ నగర్ కాలనీ , ఎన్టీఆర్ సర్కిల్, ఫైర్ స్టేషన్ , యస్ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్, ఐటిఐ సర్కిల్, శివుని మాన్యం, ఆర్టీసీ బైపాస్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 05:00 గంటల వరకు విద్యుత్తు మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని జేఈ శివ దినేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నాసిరకం వస్తువులు అమ్ముతున్న మార్వాడీలు

## మార్వాడీలకు మహిళలు అంటే అంత చులకనా?

## మహిళపై దాడి చేసిన మార్వాడి సేటును కఠినంగా శిక్షించాలి

ప్రజాభూమి పులివెందుల టౌన్



మహిళపై దాడి చేసిన మార్వాడి షేటును కఠినంగా శిక్షించాలని పులివెందుల ప్లైవుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు అన్నారు. గురువారం పట్టణంలోని ప్లైవుడ్ ఆసోసియేషన్ కార్యాలయం లో ఆయన సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని మెయిన్ బజార్లో మార్వాడి షాపు యజమాని వస్తువులు కొనడానికి వెళ్లిన ఓ మహిళపై దాడి చేయడం జరిగిందని దాడి చేసిన సేటును కఠినంగా శిక్షించాలన్నారు. ఎక్కడో ఇతర రాష్ట్రం నుంచి వ్యాపారం కోసం పులివెందులకు వచ్చి మార్వాడీలు మహిళలపై దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయన్నారు. అదే మనవారు వాళ్ళ ఊరిలో వాళ్ళ మహిళలపై దాడి చేస్తే వారంతా ఐక్యంగా మన వారిని ఊరి నుండి వెలివేస్తారన్నారు. మన వారిని విచక్షణ రహితంగా కొడుతున్న కూడా పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ప్రజలకు నాసిరకమైన వస్తువులు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు అన్నారు. గతంలో కూడా వస్తువులు కొను గోలు చేయడానికి వచ్చిన వారిపై దురుసుగా ఈ మార్వాడి ప్రవర్తించారని వారన్నారు. ఇలాంటి వారిపైన పోలీసులు చట్టప రమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లైవుడ్ షాప్ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక రెవెన్యూ సదస్సులు

## రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండలం పెన్నాపేరూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు గురువారం నాడు నిర్వహించారు గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడ జరగని విధంగా మన రాష్ట్రంలో భూ ఆక్రమణలు జరిగాయని వాటిని నివారించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మెడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోనే రద్దు చేయడం జరిగిందన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 %ూ% భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువు 45 రోజుల లో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులను సీరియస్ గా తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్పెషల్ ఆఫీసర్స్ రెవిన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, మరియు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కొరకు ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించండి

## పాడైపోయిన పైప్లైన్ తొలగించి ఇనుప గొట్టాల ఏర్పాటు చేయండి

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కల్లుగీత స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట చెరువుకు పంపింగ్ స్కీం ద్వారా రైతుల సంక్షేమం కొరకు శాశ్వత ప్రాతిపదిక పైన నీరు అందించేందుకు మూడు కిలోమీటర్ల మేర ఇనుప గొట్టాల ద్వారా నీరు అందించాలని ఇందుకుగాను 10. 75 కోట్ల రూపాయలు వేయమవుతుందని 5000 ఎకరాల్లో పంటలు పండించే రైతుల సంక్షేమం కోసం నిధులను వెంటనే మంజూరు చేయాలని గౌరవనీయులు ఇరిగేషన్ శాఖ మాత్యులు శ్రీ నిమ్మల రామానాయుడు ని గురువారం నాడు ఒంటిమిట్ట సీనియర్ నాయకుడు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య సచివాలయంలోని ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ సందర్భంగా చెరువు నీటి సమస్యపై మంత్రి గారికి వివరించారు 2014లో తెలుగుదేశం ప్రభుత్వంలో 34 ఒంటిమిట్ట పంపింగ్ స్కీమును ప్రారంభించడం జరిగిందని నాలుగు సంవత్సరాల పాటు 2019 వరకు దిగ్విజయంగా నడిచిన ఈ పంపింగ్ స్కీం 2019 నుంచి 2024 వరకు జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్ధ నిర్వహణ వలన మూలన పడిందని తక్షణం గడచిన నాలుగు సంవత్సరాలుగా కరువు కటకల్లో మునిగితేలుతున్న ఒంటిమిట్ట రైతాంగాన్ని ఆదుకోవాలని ఒంటిమిట్ట మండల దేవుని అభ్యర్థించడం జరిగింది. ఈ మేరకు మంత్రి ఉన్నతాధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుని నిధులు మంజూరు చేసేందుకు తప్పక కృషి చేస్తామని హామీ ఇవ్వడం ఒంటిమిట్ట చెరువు విషయాన్ని ఇప్పటికే తమ దృష్టికి రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కూడా తీసుకురావడం జరిగిందని ఇరిగేషన్ శాఖ మంత్రి తెలుపడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో ఒంటిమిట్ట చెరువు సంఘం డైరెక్టర్ రేవెల్ల బాలమున్నయ్య పామూరు సుబ్రహ్మణ్యం మామిళ్ళ ఈశ్వరయ్య మామిళ్ళ కృష్ణయ్య తదితరులు కలవడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలి- ఎస్సై తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి ఒక్కరూ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు మరియు హనుమాన్ జంక్షన్ సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ప్రతి వాహనదారుడు వాహనంలో వెళ్లేటప్పుడు రికార్డులను తమ వద్ద వుంచుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్లు కూడ వాహనాలకు ఉండాలని లేనిచో వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించేం దుకు ప్రతి వాహనదారుడు సహకరించాలని కోరారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి ప్రజలకు ఆటకం కలిగించ వద్దని కోరారు. ఈయన వెంట కానిస్టేబుల్ బాబా ఫక్రుద్దీన్ హోంగార్డ్ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు స్వగ్రామంలోనే రైతు సమస్యలకు పరిష్కారం

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## టిడిపిమాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రైతుల సమస్యలను తీర్చేందుకే రైతుల వద్దకే అధికారులు వెళ్లే విధంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, ప్రజలు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాల ని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలి టి పరిధిలోని బ్రాహ్మణ పల్లె గ్రామంలో తహశీల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అనంతరం రెవిన్యూ సదస్సులో రైతులసమస్యలనుసానుకూలంగా విని అర్జీలను తహశీల్దార్ స్వీకరించారు. రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసిన సమావేశంలో మద్దూరి వెంకట రామిరెడ్డి పాల్గొని ఆయన వ్యక్తిగత భూ సమస్యల ను తహశీల్దార్ కు అర్జీ రూపంలో అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూమి , రెవెన్యూ సమస్యలపై ఇచ్చే అర్జీల్లోని అంశాలకు సంబంధిం చి రికార్డులు సక్రమంగా ఉంటే సత్వరమే పరిష్కా రాలు జరుగుతాయన్నారు. రెవెన్యూ పరిధిలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నా రని భూ సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయంగా అధికారులకు తెలపాలన్నారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.డిటి శివ మోహన్,ఆర్ఐ షేక్షావల్లి, సర్వేయర్ సుబ్బన్న, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

## - కాంగ్రెస్ పార్టీ డిమాండ్

## - కే డి సి సి అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పి లుపుమేరకు కడప జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో ఈరోజు కడప ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు పెద్దఎత్తున నిరస ననిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17న రాజ్యసభలో భారత రా జ్యాంగ కర్త, మహనీయ రాజకీయ నాయకుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురిం చి కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్ షాచేసినఅప్రతిష్టాత్మకమైన, అణుచితమైన వ్యాఖ్యలపై ఆమె, పార్టీ శ్రేణులు ఎన్డీఏ ప్రభుత్వంపై ధోజమెత్తారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం. భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలోభాగమేఇదంతామనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణంరాజ్యాంగంపై దాడి చేస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ పై ప్రధానమంత్రి కి ఏమైనా గౌరవంఉంటేతక్షణమే కేంద్ర మంత్రివర్గం నుంచి అమి త్ షాను తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలు 240 సీట్లకు ప్రస్తుతం కుదించారని భవిష్యత్తులో అ ది కూడా ఉండదని ఆమె హెచ్చరించారు. బాబాసాహెబ్ అందరివాడని, ఎందుకంటే అతను ప్రతి ఒక్కరి గురించి ఆలోచన చేసిన వ్యక్తని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. రాజ్యాంగ నిర్మాతను బిజెపి నాయకులు ప్రతి సారి హేళన చేస్తున్నారు. మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యి%శీ%ది.అంబేద్కర్నుఅవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి.మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలి ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, కడప కోఆర్డినేటర్ బండి జకర య్య, నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, యూ త్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్,విజయ్ కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలి

## - విద్యార్థులకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ సూచన




ప్రజాభూమి, శ్రీసత్యసాయి జిల్లా (బుక్కపట్నం)

విద్యార్థులు ప్రతినిత్యం ఆన్లైన్లో లో ఖరీదైన వస్తువులతో పాటు నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం నేడు విరివిగా కొంటున్నారని, ఈ ఆన్లైన్ లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే మోసపోవడానికి అవకాశం ఉందని రాష్ట్రం వినియోగ దారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ సూచించారు. గురువారం జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవం వేడుకల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని బుక్కపట్నంనందు శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్. మక్బూల్ హుస్సేన్ అధ్యక్షతన విద్యార్థి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు వినియోగ దారుల చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని, అప్పుడే సమాజంలో వినియోగ దారులకు సరైన సేవలు అందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. సి ఎస్ డి టి షబ్నం మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసు కుని వినియోగదారుల్లో చైతన్యం నింపేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, వాటిని సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. అధ్యాపకుడు ఓబులేసు మాట్లాడుతూ, వినియోగదారుల సంఘా లు ప్రతినిత్యం వినియోగదారుల సేవల కోసం పరితపిస్తూ చైతన్యం చేయడం చాలా శుభ పరిణా మమని , వినియోగదారులు మోసపోతే స్థానికంగా ఉన్నటు వంటి వినియోగదారుల సంఘాల ప్రతిని ధులను, లేదా వినియోగదారుల ఫోరంను సంప్రదిం చవచ్చని తెలియజేశారు. వినియోగదారుల సంఘం సెక్రటరీ రామలక్ష్మి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికే యులు మల్లికార్జున ప్రసాద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే కార్యాలయం పేర్కొంది. ఇందులో భాగంగా గురువారం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు అందజేశారు. మల్లికార్జున ప్రసాద్ గత 30 ఏళ్లుగా హిందూపురంలో వివిధ దినపత్రికల్లో పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం స్థానిక జర్నలిస్టులు హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు కు తెలపడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తరపున ఆ కుటుంబానికి రూ.10,000 రూపాయలను అందజేశారు. భవిష్యత్తులో మల్లికార్జు ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తరపున హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు అంజిన మూర్తి ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణకు హిందూపురం జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే తోటి విలేకరులు వారికి తోచినంత సహాయాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులకు అందించడం జరిగింది. నగదు మొత్తాన్ని త్వరలోనే మల్లికార్జు ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు.

# గాండ్ల తెలికులు చైతన్యంతో ముందడుగు వేయాలి

## - జైల్స్ డిఎస్పి నానుబాల సాయి ప్రవీణ్, రాష్ట్ర మహిళా నాయకురాలు విశాలాక్షి

ప్రజాభూమి, అనంతపురము :

మారుతున్న కాల పరిస్థితులు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో గాండ్ల, తెలికుల సామాజిక వర్గీయులు మరింత చైతన్యవంతం కావాలని ముఖ్య అతిథి జైళ్ల విభాగం విశాఖపట్నం డిఎస్పి నానుబాల సాయి ప్రవీణ్, గాండ్ల సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు, రాష్ట్ర గాండ్ల తెలికుల, దేవ తెలికుల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ గాండ్ల విశాలాక్షి పేర్కొన్నారు. గురువారం సాయంత్రంఅనంతపురం నగరంలోని గుత్తి రోడ్డునందున్న అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రూపొందించిన 2025- వార్షిక క్యాలెండర్ను జిల్లా కమిటీ అధ్యక్షుడు పెరవలి రాము అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ నేతృత్వంలో జిల్లా కమిటీ నాయకులు, కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో గాండ్ల తెలికుల సామాజిక వర్గం విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఆ దిశగా మరింతగా పురోగమించాలని, అలాగే రాజకీయ చైతన్యంతో ఐక్యతగా ముందడుగు వేయాలని, ఇందుకోసం సమష్టిగా సహాయ సహకారాలతో పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇటీవల వీర మరణం పొందిన.. జిల్లాలోని నార్పలలో అంత్యక్రియలు జరిగిన ప్రకాశం జిల్లా రావిపాడు గ్రామానికి చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య మృతికి వందనాలు సమర్పిస్తూ నివాళులర్పించారు. అలాగే, ఇటీవల మరణించిన గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు బుక్కపట్నం కృష్ణమూర్తి మృతికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు చింతకుంట రామయ్య, జిల్లా కోశాధికారి గవ్వల లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి పార్నపల్లి రామాంజనేయులు, జిల్లా నాయకులు టీచర్ రెడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, అఖిల గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర మీడియా సెక్రెటరీ కేపీ కుమార్, జిల్లా అధ్యక్షులు జి నరసింహులు, ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్ బాబు, సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు లెక్చరర్ రవికుమార్, పసల శ్రీనివాసులు, అనిల్ బాటి, నేమి చంద్, ఎం పి హెచ్ ఓ ఎన్ వెంకటరమణ, నార్పల కే.ఎల్.ఎన్. ప్రసాద్ (రిటైర్డ్ కండక్టర్), తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఎస్పి నానుబాల సాయి ప్రవీణ్ ను ఘనంగా సత్కరించారు.





# అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమ ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాద బాధితులను స్థానిక కిమ్స్ సవేరా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ల పరామర్శ**

**బాధితులకు మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించిన జిల్లా యంత్రాంగం**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాలోని యాడికి మండల పరిధి బోయరెడ్డిపల్లి గ్రామం వద్దనున్న అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. బుధవారం సాయంత్రం 6:30 నుంచి 7:00 మధ్యలో బోయరెడ్డిపల్లి గ్రామం వద్దనున్న అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో గాయపడిన నలుగురు బాధితులను నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి అనంతపురం నగరంలోని



కిమ్స్ సవేరా ఆస్పత్రిలో ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) శివ నారాయణ శర్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ, కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స గురించి ఎలాంటి ఆందోళన వద్దని, యాజమాన్యం, ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరించి ఉత్తమ చికిత్స అందిస్తామని ధైర్యం అందించారు. ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే నేరుగా తమని సంప్రదించాలని సూచించారు. ప్రమాదం ఎలా జరిగింది,



తదితర వివరాలను జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), జిల్లా ఎస్పీలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని బెంగళూరుకి తరలించి వారికి ఉత్తమ చికిత్స అందించేలా అవసరమైన చర్యలు వెంటనే తీసుకుంటామన్నారు. గాయపడిన నలుగురిని ప్రత్యేక అంబులెన్స్ లలో బెంగుళూరుకు తరలించారు. అంబులెన్స్ లలో టెక్నికల్ మెడికల్ టీంలు, రెవెన్యూ సిబ్బందిని వెంట పంపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ ట్రాన్సుఫార్మర్లలోని వైర్ల చోరీ ముఠా ఆటకట్టు

**ఉమ్మడి అనంత జిల్లాలో చోరీకి గురైన 630 కిలోల రాగి, అల్యుమినియం వైర్లు స్వాధీనం..**

**నలుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్..పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు**

**విలేకరుల సమావేశంలో వెల్లడించిన జిల్లా అనంత జిల్లా ఎస్పీ పి.జగదీష్**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పరిధిలోని రైతులకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను ధ్వంసం చేసి.. అందులోని వైర్లను దొంగిలిస్తున్న అంతర్ జిల్లా చోరుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 630 కిలోల రాగి, అల్యుమినియం వైర్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు సభ్యులు ఉన్న ముఠాలు అరెస్టు చేసి కటకటాలు వెనక్కి నెట్టారు. గురువారం స్థానిక డిపిఓలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించి వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ వివరించారు. సిసిఎస్, అనంతపురం రూరల్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ఏడాది కాలం నుండీ జరిగిన 33 దొంగతనాలలో రికవరీలు చూపారు. అరెస్టు నిందితుల వివరాలు కంబదూరు మండలం, నూతిమడుగు గ్రామస్తుడు రాఘవేంద్ర, అదే మండలానికి చెందిన రాంపురం వాసి చిరంజీవి, నూతిమడుగు గ్రామస్తులు ఎర్రిస్వామి,



పరంధామను పోలీసులు అరెస్టు చేశారు. తిప్పేపల్లి గ్రామస్తుడు వాసు, వెంకటంపల్లి గ్రామానికి చెందిన వన్నూరుస్వామి అలియాస్ జానీ పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి విద్యుత్ ట్రాన్సుఫార్మర్లకు సంబంధించిన450 కిలోల రాగివైర్లు, 180 కిలోల అల్యుమినియం వైర్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో వృత్తిరీత్యా ఎలెక్ట్రీషియన్ అయిన రాఘవేంద్ర కీలక నిందితుడని ఎస్పీ పేర్కొన్నారు. పరారీలో ఉన్న వాసుపై కంబదూరు పోలీసు స్టేషన్ లో రౌడీషీట్ కూడా ఉందన్నారు. ఈ చోరీ సొత్తును హైదరాబాద్ లో విక్రయించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులకు ఆ సమాచారం వెళ్లడం...అరెస్టు చేయడం జరిగిందన్నారు. రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. కాగా , అనంతపురం



అడిషనల్ ఎస్పీ డివి.రమణ మూర్తి పర్యవేక్షణ లో, అనంతపురము సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, అనంతపురం రూరల్ సి.ఐ. శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబుల ఆధ్వర్యంలో ఈ ముఠా కోసం ప్రత్యేక నిఘా వేసారు. హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్రశేఖర్, శ్రీధర్ ఫణి, శ్రీనివాసులు, నరసింహులు, వెంగప్ప., కానిస్టేబుళ్లు రంజిత్ కుమార్, బాలకృష్ణ, షామీర్ లు, అనంతపురం రూరల్ హెడ్ కానిస్టేబుళ్లు గిరిబాబు, ప్రసాద్, కానిస్టేబుళ్లు రాజు, శివయ్య, ప్రసాద్, పాండవ, అనిల్ కుమార్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో దాచిన రాగి, అల్యుమినియం వైర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఉప కారాగారంలో పరిశుభ్రత పాటించాలి -దీర్ఘకాలిక వ్యాధులపై నిర్లక్ష్యం వద్దు

## జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉపకారాగారంలో పరిశుభ్రత పాటించడంతోపాటు నిందితులకు రుచికరమైన ఆహార అందించాలని జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న నిందితుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు చేయించాలని ఆయన తెలిపారు. గురువారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న నిందితులతో ఏఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, ఉచిత న్యాయ సహాయం అవసరం ఉందా అన్న వివరాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జైలు అధికారులు ఏమైనా



ఇబ్బందులకు గురి చేస్తున్నారా, సక్రమంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్న వివరాలపై ఆరా తీశారు. దీనికి తోడు అనారోగ్యానికి గురైతే వైద్యుల వద్దకు తీసుకెళ్తున్నారా లేదా అన్న విషయాలను సైతం అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, జైలులో దీర్ఘకాలికంగా నయం కాని వ్యాధులతో ఎవరైనా నిందితులు ఉంటే వెంటనే సమాచారాన్ని తెలియజేయలన్నారు. వెంటనే అలాంటి వారికి వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 18 సంవత్సరాల లోపు ఎవరైనా నిందితుల ఉంటే ఉపకారాగారంలో ఉంచుకోరాదని వెంటనే ఆ విషయాన్ని తెలియజేసి జువైనల్ హోం కు పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే 60 ఏళ్లు దాటిన నిందితులు ఉన్న వెంటనే సమాచారం ఇవ్వాలని ఉప కారాగార అధికారి హనుమన్నకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత మంచి నడవడికతో ప్రశాంత జీవనం సాగించాలని ఆయన తెలిపారు. అనంతరం జైలు గదులు, వంటగది తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నవేరా, సంతోషి కుమారి, పార్వతి, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

## -అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ రాజకీయ ఐక్యవేదిక నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై స్థానిక రాజకీయ ఐక్యవేదిక నాయకులు ఖండించారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, భారత్ పార్లమెంట్ లో రాజ్యాంగం పై చర్చ సందర్భంగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా భారతదేశ రాజ్యాంగం పై ప్రమాణం చేసి హోం మంత్రిగా పార్లమెంట్ లో ఉంటూ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడటం యావత్ భారతదేశం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం మార్చి మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకుని రావాలని, ఈ బిజెపి అమిత్ షా కుట్ర చేస్తున్నారని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి లో ఉన్న దళితులు, బహుజనులు, బీసీలు, మైనార్టీలు అందరూ ఆలోచించి ప్రపంచ దేశాల్లోనే అతి గొప్ప ప్రజాస్వామ్య భారతదేశం అని అటువంటి ప్రజాస్వామ్యం రాజ్యాంగము ఏ దేశంలోనూ లేదని, బాబాసాహెబ్ అంబేద్కర్ ని విదేశాలందరూ కొనియాడుతుంటే భారతదేశంలో భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్న బిజెపి ఎన్డీఏ కూటమి హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడటం మంచిది కాదని, వెంటనే తన పదవికి రాజీనామా చేసి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతదేశమంతా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్, ఎం.ఎస్.ఎఫ్. రవికుమార్, ఆర్.ఎస్.పి నాయకులు ఏ.శ్రీనివాసులు, ఏ.పి.ఆర్ మ.ఎస్ నాయకులు నౌషాద్, కాంగ్రెస్ నాయకులు కలీం,షాహిద్,హనుమంతు రాయుడు, జియా ,యూత్ కాంగ్రెస్ అంజి, జై భీం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి -సిపిఎం నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ , ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ మాట్లాడుతూ, కొట్నూరు పొలం పొలం సర్వే నెంబర్. 21/3, 21/4, 21/5, 21/6 భూమిలో గత సంవత్సరం క్రితం గుడిసెలు వేసుకుని, అక్కడే నివాసం ఉంటున్నారని, ప్రభుత్వ ఆయా నిరుపేదలకు వెంటనే ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దాదాపు 447 మంది లబ్ధిదారులు ఆ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు గుడిసెలు వేసుకున్న స్థలంలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాల పోరాట కమిటీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు గంగమ్మ, సానియా, హసీనా, ఆది తదితరులు పాల్గొన్నారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677